నేడు కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్






TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

శనివారం జూన్ 29,2024



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.



సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శనివారం జూన్ 29,2024పేజీలు :8 వెల :రూ 6/-


# కుటుంబానికి రూ. 2లక్షలు!

## పంట రుణమాఫీ కి ఇదే ప్రాతి పదిక   బంగారం పై అప్పులకు పథకం వర్తించదు

**3, 4 రోజుల్లో మార్గదర్శకాలు**

**దీని తర్వాతే రూ.4 వేల పింఛనుపై దృష్టి**

**కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన వారికే మంత్రివర్గంలో చోటు**

**రుణాల రీస్ట్రక్చర్‌తో వడ్డీ భారం తగ్గించుకుంటాం**

**దిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రుణమాఫీ మార్గదర్శకాలను మూడు, నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తామన్నారు. బంగారం తాకట్టు రుణాలు దీని పరిధిలోకి రావని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌-ఎల్‌బీసీ) మార్గదర్శకాల ప్రకారం తీసుకున్న పంట రుణాలు మాత్రమే మాఫీ అవుతాయన్నారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి నియామకంపై పార్టీ పెద్దలతో చర్చించడానికి గత అయిదు రోజులుగా దిల్లీలో ఉన్న సీఎం.. శుక్రవారం తన అధికారిక నివాసంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వారి ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. రుణమాఫీకి రేషన్ కార్డు ఆధారంగా కుటుంబ నిర్ధారణ చేస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. పట్టాదారు పాస్‌పుస్తకాల ఆధారంగా పంట రుణాలను లెక్కిస్తామని చెప్పారు. ఒక కుటుంబంలో మూడు నాలుగు రుణాలు కలిపి ఎంత ఎక్కువగా ఉన్నా.. గరిష్ఠంగా రూ.2 లక్షల వరకే మాఫీ వర్తిస్తుందన్నారు. రూ.2 లక్షల మేర తీసుకున్న రుణాలు రూ.6-7 వేల కోట్లు ఉండవచ్చని ఆయన అంచనాగా చెప్పారు. అత్యధికంగా రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు సన్న, చిన్నకారు రైతులు తీసుకున్న రుణాలే ఉంటాయన్నారు. రుణమాఫీ పూర్తయిన తర్వాత పింఛన్లు రూ.4 వేలకు పెంపుపై దృష్టి సారిస్తామన్నారు. ముఖ్యమంత్రి వెల్లడించిన అంశాలు ఆయన మాటల్లోనే..

**పదవుల్లో సామాజిక న్యాయం**

“మంత్రివర్గ విస్తరణపై చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తం ఆరు పదవులను భర్తీ చేయాలా? లేదా? అనేది పరిశీలిస్తాం. పీసీసీ అధ్యక్ష నియామకం, మంత్రివర్గ విస్తరణ అన్నీ ఒకేసారి పూర్తి చేస్తాం. మంత్రులు, పీసీసీ పదవి విషయంలో సామాజిక న్యాయం పాటిస్తాం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు 50% పదవులు ఉండాలన్నది కాంగ్రెస్ నిబంధన. పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఉండవు. కాంగ్రెస్ బీ ఫాంపై గెలిచినవారికే ఇస్తాం. పీసీసీ అధ్యక్ష పదవి మహిళలకు ఇవ్వాలా? ఇప్పటికే పదవిలో ఉన్న వారికి ఇవ్వాలా? అనే అంశాలపై చర్చించలేదు. రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుల పదవీకాలం ఆగస్టుతో పూర్తవుతుంది. కొత్త సభ్యులను నియమించాక కులగణన మొదలుపెడతాం.

**గతంలోనూ ఫిరాయింపులు జరిగాయి**

పార్టీ ఫిరాయింపులు తెలంగాణకు మాత్రమే పరిమితం కాదు. కేసీఆర్ హయాంలోనూ జరిగాయి. ఏపీలో చంద్రబాబు, జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనూ చోటుచేసుకున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, గోవా, మణిపుర్, అరుణాచల్‌ప్రదేశ్‌లో పెద్ద ఎత్తున జరిగాయి. తెలుగుదేశానికి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులను ఏకంగా భాజపాలోకి విలీనం చేసుకున్నారు.

**కేంద్ర బడ్జెట్ తర్వాతే రాష్ట్రంలో..**

కేంద్ర బడ్జెట్ పెట్టిన ఒకట్రెండు రోజుల్లోనే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభిస్తాం. గత బడ్జెట్‌లో చెప్పిన రాబడిలో 60 శాతమే వచ్చింది. 40% కాగితాలకే పరిమితమైంది. ఇలా అబద్ధాలు చెప్పడం వల్ల ప్రయోజనం ఉండదు. అందుకే వాస్తవ అంచనాలతో బడ్జెట్ రూపొందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్ర రుణాలను రీస్ట్రక్చర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనిపై ఇదివరకే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడాం. ఎన్నికలు రావడంతో ఆ చర్చలు ఆగిపోయాయి. ఇప్పుడు మళ్లీ మొదలుపెట్టాల్సి ఉంది. తక్కువ వడ్డీకి కొత్త అప్పులు తీసుకొని ఎక్కువ వడ్డీకి తెచ్చిన రుణాలను చెల్లించాలనుకుంటున్నాం. ప్రస్తుతం రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పుంది. పెండింగ్ బిల్లులు రూ.లక్ష కోట్లు ఉన్నాయి. అప్పులపై 1% వడ్డీ భారం తగ్గినా ఏడాదికి రూ.7 వేల కోట్లు ఆదా అవుతుంది. రాష్ట్రం ఏర్పడిన 2014లో రుణాల చెల్లింపు మొత్తం ఏడాదికి రూ.6,500 కోట్లు ఉంటే ఇప్పుడు నెలకే రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది. మిగతా 2 పేజీలో

# మంత్రివర్గ విస్తరణ, వచ్చే వారంలో కొలిక్కి!



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తుండగా వచ్చే వారంలో తుది నిర్ణయానికి రావొచ్చని తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ విషయంలో కూడా నిర్ణయం తీసుకోవచ్చని పార్టీ వర్గాల సమాచారం. గురువారం రాత్రి పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వద్ద జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్‌ల ఎంపిక, కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం, ఇతర పార్టీల నుంచి వచ్చే ఎమ్మెల్యేలను చేర్చుకోవడం... ఇలా అన్ని అంశాల గురించి కూలంకషంగా చర్చించినట్లు తెలిసింది. శుక్రవారం రాహుల్‌గాంధీని కలిసేందుకు నేతలు సమయం కోరినా, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా సోమవారం వరకు వీలు కాకపోవచ్చని సమాచారం అందినట్లు తెలిసింది.

మిగతా 2 పేజీలో

# బతుకులు ఛిద్రం!

## సౌత్‌గ్లాస్ పరిశ్రమలో పేలుడు అయిదుగురు కార్మికుల దుర్మరణం..



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

రంగారెడ్డి జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. షాద్‌నగర్‌లోని సౌత్ గ్లాస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం జరిగిన పేలుడు ఘటనలో అయిదుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. 13 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ముగ్గురిని హుటాహుటిన చాంద్రాయణగుట్టలోని డీఆర్‌డీవో ఆసుపత్రికి తరలించారు. మిగిలిన వారిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. మృతులు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన నికిత్‌కుమార్ (22) రామ్‌సేథ్(24), బిహార్‌కు చెందిన చిత్తరంజన్ (31), రామ్‌ప్రకాష్ (31), ఒడిశాకు చెందిన రథీకాంత్(25)గా గుర్తించారు. గాయపడిన వారిలో షాద్‌నగర్ సమీప కాశిరెడ్డిగూడకు చెందిన రోజు వారీ కూలీలు నీలమ్మ, మమత, బూర్గులకు చెందిన సుజాత (24) ఉన్నారని, మిగిలిన వారు బిహార్, ఝూర?ండ్ వాసులని పోలీసులు నిర్ధారించారు.

**కీహోల్ తెరుచుకోకపోవడంతో..**

పరిశ్రమ ఆవరణలో రెండు యూనిట్లున్నాయి. కార్మికులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఒక షిఫ్టు సాయంత్రం 5గంటలకు పూర్తవుతుంది. దానికి 15 నిమిషాల ముందు ఆటోక్లేవ్ యూనిట్‌లో ఫర్నేస్ కంప్రెషర్ (వాహనాల మిగతా 2 పేజీలో

# ఒకరు పోతే పది మందిని తీర్చిదిద్దుకుందాం



**పార్టీ మారిన నాయకుల గురించి ఆలోచించొద్దు**

**రెట్టించిన ఉత్సాహంతో పనిచేద్దాం**

**శ్రేణులతో భారాస అధినేత కేసీఆర్**

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మారిన నాయకుల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని.. ఒకరుపోతే పది మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుందని భారాస అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ.. సమస్యల లోతును పట్టుకొని పరిష్కరించే సత్తా కేవలం భారాసకు మాత్రమే ఉందని ఆయన అన్నారు. సమైక్యవాదులతో కలబడి, నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణను సాధించిన భారాస శ్రేణులకు.. ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్కనే కాదని భరోసా ఇచ్చారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం కోరుట్ల, జగిత్యాల, నిజామాబాద్ నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ “మనం రెట్టించిన ఉత్సాహంతో భవిష్యత్తులో ఇంకా బాగా ప్రజల కోసం పనిచేయాల్సి ఉంది. గత పదేళ్లు ప్రజలు మనకు అవకాశమిచ్చారు. చిత్తశుద్ధితో, రాజీపడకుండా ఉద్యమ ఆకాంక్షల మిగతా 2 పేజీలో






# కుటుంబానికి రూ.2 లక్షలు!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**కేంద్ర బడ్జెట్ తర్వాతే రాష్ట్రంలో..**

కేంద్ర బడ్జెట్ పెట్టిన ఒకట్రెండు రోజుల్లోనే రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభిస్తాం. గత బడ్జెట్‌లో చెప్పిన రాబడిలో 60 శాతమే వచ్చింది. 40% కాగితాలకే పరిమితమైంది. ఇలా అబద్ధాలు చెప్పడం వల్ల ప్రయోజనం ఉండదు. అందుకే వాస్తవ అంచనాలతో బడ్జెట్ రూపొందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్ర రుణాలను రీస్ట్రక్చర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనిపై ఇదివరకే కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడాం. ఎన్నికలు రావడంతో ఆ చర్చలు ఆగిపోయాయి. ఇప్పుడు మళ్లీ మొదలుపెట్టాల్సి ఉంది. తక్కువ వడ్డీకి కొత్త అప్పులు తీసుకొని ఎక్కువ వడ్డీకి తెచ్చిన రుణాలను చెల్లించాలనుకుంటున్నాం. ప్రస్తుతం రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పుంది. పెండింగ్ బిల్లులు రూ.లక్ష కోట్లు ఉన్నాయి. అప్పులపై 1% వడ్డీ భారం తగ్గినా ఏడాదికి రూ.7 వేల కోట్లు ఆదా అవుతుంది. రాష్ట్రం ఏర్పడిన 2014లో రుణాల చెల్లింపు మొత్తం ఏడాదికి రూ.6,500 కోట్లు ఉంటే ఇప్పుడు నెలకే రూ.7 వేల కోట్లు చెల్లించాల్సి వస్తోంది.

**ఉన్న అధికారులనే వినియోగించుకుంటాం**

ఉన్నవారిలో ఉత్తమంగా పనిచేసే అధికారుల సేవలను వినియోగించుకుంటున్నాం. చూసేవారికి పెద్దమార్పు కనిపించకపోయినా ఫర్వాలేదు. ప్రజలకు నష్టం జరగకపోతే చాలు. మార్పు చూపించాలన్న అత్యుత్సాహంతో అడ్డదారులు తొక్కితే నష్టం జరుగుతుంది. నేను అధికారం చేపట్టిన 200 రోజుల్లో 100 రోజులు ఎన్నికలకే సరిపోయింది. గత పాలకులు ఏదో చేశారన్న కక్షతో దాన్ని చెడగొట్టాలని చూస్తే అమరావతిలో పిచ్చిచెట్లు పెంచినట్లే అవుతుంది. కలెక్టర్లు, ఎస్పీలతోనే క్షేత్రస్థాయిలో పరిపాలన జరుగుతుంది కనుక వారిని పూర్తిస్థాయిలో మార్చాం. ఉన్నతస్థాయిలో అందుబాటులో ఉన్న అధికారులను కొనసాగిస్తున్నాం.

**జిల్లాలు, మండలాల పునర్విభజనకు కమిషన్**

జిల్లాల సంఖ్య కుదిస్తామని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఉన్న వాటిని హేతుబద్ధీకరించేందుకు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పాను. ప్రస్తుత 33 జిల్లాల్లో ఒక దాంట్లో కోటి జనాభా ఉంటే మరో దాంట్లో మూడు లక్షల మందే ఉన్నారు. అందుకే వీటిని హేతుబద్ధీకరించాలి. మండలాలు కూడా ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొత్తగా వచ్చిన వాటన్నింటినీ తాత్కాలిక ప్రాతిపదికనే ఏర్పాటు చేశారు తప్ప.. ప్రస్తుత జనాభా, అభివృద్ధి, అవసరాల ప్రాతిపదికన చేయలేదు. వీటిపై బడ్జెట్ సమావేశాల్లో అందరి అభిప్రాయాలు తెలుసుకుని.. కమిషన్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటాం.

**ఉపసంఘం సిఫార్సుల మేరకు రైతు భరోసా**

రైతుభరోసా పథకం విధివిధానాలపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చేసే సిఫార్సులపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రైతుబంధు కింద కేసీఆర్ రూ.75 వేల కోట్లు ఇస్తే అందులో రూ.25 వేల కోట్లు అనర్హులకే వెళ్లింది. వారి నుంచి రికవరీ చేయడం గురించి ఆలోచించడంలేదు. ధరణి లోపాలను



సరిదిద్దే పని జరుగుతోంది. దాని స్థానంలో భూభారతి వస్తుంది. మహిళలకు ఉచిత బస్సు పథకానికి ప్రభుత్వం ప్రతినెలా రూ.350 కోట్లు చెల్లిస్తున్నందున ఆర్టీసీకి ఆదాయం పెరిగి నష్టాలు లేని స్థితికి చేరింది. త్వరలో లాభాల్లోకి వస్తుంది. ఆక్యుపెన్సీ 80%కి పెరిగింది. ఉచిత బస్సు సౌకర్యం వల్ల చాలామంది మహిళలు పుణ్యక్షేత్రాలకు వెళ్తుండడంతో ఆలయాల ఆదాయం పెరిగింది.

**కొత్త విమానాశ్రయాలపై దృష్టి**

వరంగల్, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం హైదరాబాద్ జీఎంఆర్ విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో కొత్త ఎయిర్‌పోర్టు ఉండకూడదన్న నిబంధన ఉంది. వరంగల్ 148 కిలోమీటర్ల దూరంలో ఉంది. అందువల్ల భద్రాచలంవైపు కొత్త ఎయిర్‌పోర్టు నిర్మిస్తే ఈ నిబంధన వర్తించదు. కొత్త ఎయిర్‌పోర్టులకు లాభదాయకత ఉంటుంది. వరంగల్ నుంచి తిరుపతి, వారణాసి లాంటి పుణ్యక్షేత్రాలకు నేరుగా విమానాలు నడిపితే మంచి డిమాండ్ ఉంటుంది. రాష్ట్రంలో విద్యుత్తు కొరతే లేదు. ఎక్కడో సాంకేతిక కారణాల వల్ల తలెత్తే సమస్యను కొందరు కోత అని ప్రచారం చేస్తున్నారు.

**ఉచితాలు 'అనవసరం' కాదు**

రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలను అనవసర ఖర్చుగా పరిగణించకూడదు. మోదీ ఈ పదేళ్లలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేశారు. దాంతో పోలిస్తే ఉచిత పథకాల కింద ప్రజలకు అందిస్తున్నందెంత? కార్పొరేట్ సంస్థలకు మాఫీ చేస్తే ప్రోత్సాహకం, పేదలు, రైతులకు ఇస్తే సబ్సిడీ అంటున్నారు. ఇది చూసే కోణాన్ని బట్టి ఉంటుంది.

**అదానీకి ఆస్తులు రాసివ్వడంలేదు..**

మోదీకి అదానీ మిత్రుడని మాట్లాడిన మేం.. ఇప్పుడు పాతబస్తీలో విద్యుత్తు పంపిణీని అప్పగిస్తే విమర్శలొస్తాయన్నది నిజమే. కానీ మేం మోదీలా ప్రభుత్వరంగ సంస్థలను అదానీకి రాసివ్వడంలేదు. అలా ఇవ్వడాన్ని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు తప్ప.. అసలు వ్యాపారమే చేయకూడదని చెప్పలేదు. మేం అదానీనీ విద్యుత్తురంగంలో పెట్టుబడులు పెట్టమనే కోరుతున్నాం. ఆయనకు ఎలాంటి ఆస్తులూ రాసివ్వడంలేదు. రాష్ట్రంలో ఎవరు పెట్టుబడులు పెట్టడానికి వచ్చినా ఆహ్వానిస్తాం. ఆగస్టులో అమెరికాకు వెళ్లినప్పుడు రాష్ట్రంలో టెస్లా ప్లాంట్ పెట్టే అంశంపై ఎలాన్‌మస్క్‌తో మాట్లాడి ఆహ్వానించే ప్రయత్నం చేస్తా

# ఒకరు పోతే పది మందిని తీర్చిదిద్దుకుందాం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

మారిన నాయకుల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని.. ఒకరుపోతే పది మంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుందని భారాస అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ.. సమస్యల లోతును పట్టుకొని పరిష్కరించే సత్తా కేవలం భారాసకు మాత్రమే ఉందని ఆయన అన్నారు. సమైక్యవాదులతో కలబడి, నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణను సాధించిన భారాస శ్రేణులకు.. ప్రస్తుత పరిస్థితులు ఒక లెక్కనే కాదని భరోసా ఇచ్చారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం కోరుట్ల, జగిత్యాల, నిజామాబాద్ నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "మనం రెట్టించిన ఉత్సాహంతో భవిష్యత్తులో ఇంకా బాగా ప్రజల కోసం పనిచేయాల్సి ఉంది. గత పదేళ్లు ప్రజలు మనకు అవకాశమిచ్చారు. చిత్తశుద్ధితో, రాజీపడకుండా ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా.. లక్ష్యం ప్రకారం పని చేసి ప్రగతిని సాధించాం. వ్యవసాయం, సాగునీరు, విద్యుత్తు వంటి అనేక మౌలిక వ్యవస్థలను మెరుగుపరిచాం. కొన్నిసార్లు ప్రజాస్వామ్యంలో అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తాపడుతుంటారు. మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది. అంతమాత్రాన నిరుత్సాహపడొద్దు. మనం ఏ హోదాలో ఉన్నా.. ప్రజల కోసం పని చేయాల్సిందే. ఆనాడు మనం ఉద్యమంలో దిగినప్పుడు మనతో ఎవరున్నారు? నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే. మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగల్లో కలిశారు. బాధ పడేదేమీలేదు. ఆయనను తయారుచేసింది పార్టీనే. అంతకన్నా మెరుగైన నాయకత్వాన్ని పార్టీ తయారు చేసుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, జాజుల సురేందర్,



గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, జగిత్యాల జడ్పీ ఛైర్మన్ వసంత సురేశ్, పెద్దపల్లి భారాస నేత ఉష, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన సమావేశంలో భారాస శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న కేసీఆర్

**ఆత్మీయ సమావేశాలకు మూడు రోజుల విరామం**

పలు నియోజకవర్గాల నుంచి తరలివస్తున్న ప్రజలు, కార్యకర్తలతో 15 రోజులుగా కేసీఆర్ నిత్యం సమావేశమవుతున్నారు. ఈ సమావేశాలకు మూడు రోజులు విరామం ప్రకటించాలని పార్టీ నిర్ణయించింది. శనివారం నుంచి సోమవారం వరకూ; సమావేశాలు జరగవని మళ్లీ ఎప్పటి నుంచి నిర్వహిస్తారనేది త్వరలోనే ప్రకటిస్తామని పార్టీ ఓ ప్రకటనలో తెలిపింది. ముందస్తు సమాచారం లేకుండా వచ్చి ఇబ్బందులు పడొద్దని ప్రజలను కేసీఆర్ కోరారు.

# నేడు కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ శనివారం ఉదయం 11 గంటలకు జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోనున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ శుక్రవారం బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పవన్‌కల్యాణ్ ప్రత్యేక భద్రత ఎస్పీ అర్జున్ శుక్రవారం మధ్యాహ్నం కొండగట్టులో స్వామివారిని దర్శించుకుని పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు.

# మంత్రివర్గ విస్తరణ వచ్చే వారంలో కొలిక్కి!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికపై దిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తుండగా వచ్చే వారంలో తుది నిర్ణయానికి రావొచ్చని తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ విషయంలో కూడా నిర్ణయం తీసుకోవచ్చని పార్టీ వర్గాల సమాచారం. గురువారం రాత్రి పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వద్ద జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్‌ల ఎంపిక, కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం, ఇతర పార్టీల నుంచి వచ్చే ఎమ్మెల్యేలను చేర్చుకోవడం... ఇలా అన్ని అంశాల గురించి కూలంకషంగా చర్చించినట్లు తెలిసింది. శుక్రవారం రాహుల్‌గాంధీని కలిసేందుకు నేతలు సమయం కోరినా, పార్లమెంటు సమావేశాల దృష్ట్యా సోమవారం వరకు వీలు కాకపోవచ్చని సమాచారం అందినట్లు తెలిసింది.

**సుదీర్ఘ చర్చ... కుదరని ఏకాభిప్రాయం!**

కేసీ వేణుగోపాల్ వద్ద జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నట్లు సమాచారం. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి గురించి సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో ఎవరికి ఇవ్వాలనేదానిపై ఎక్కువగా చర్చ జరిగినట్లు సమాచారం. బీసీల్లో మహేశ్‌కుమార్‌గౌడ్, మధుయాస్కీ, సురేశ్ షెట్కార్, ఎస్టీల్లో బలరాం నాయక్, ఎస్సీల్లో సంపత్‌కుమార్‌తోపాటు కొత్తగా విప్ లక్ష్మణ్‌కుమార్ పేరు కూడా తెరపైకి వచ్చినట్లు సమాచారం. కర్ణాటకలో ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడిగా ఒకరే ఉన్నందున, తెలంగాణలోనూ ఇదే తరహాలో ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరుతున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే కేసీ వేణుగోపాల్ వద్ద జరిగిన సమావేశంలో భట్టి అంశాన్ని ఎవరూ మాట్లాడలేదని సమాచారం. కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ అయినందున ఎంపీ బలరాంనాయక్‌కు పీసీసీ అధ్యక్షపదవి ఇవ్వాలనే అభిప్రాయం బలంగా ముందుకు వచ్చినట్లు తెలిసింది. బలరాంనాయక్‌కు పీసీసీ అధ్యక్షపదవి రాకపోతే డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పేరును డిప్యూటీ స్పీకర్‌గా పరిశీలించనున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఎస్సీల్లో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆశిస్తున్నా, ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడిద్దరూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారే అవుతారు. ఈ కారణంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేరు ముందుకొచ్చినట్లు సమాచారం. సమావేశంలో పాల్గొన్న నాయకులతో పాటు ఇతర ముఖ్యనాయకుల అభిప్రాయాలను కూడా అధిష్ఠానం పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. దీంతో పీసీసీపై తుది నిర్ణయం కొన్ని రోజులు వాయిదాపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. పీసీసీ అధ్యక్షుని విషయంలో ముఖ్యనాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలిసింది.

**నాలుగో పేరుపైనే చర్చంతా!**

మంత్రివర్గ విస్తరణలో ముగ్గురి పేర్లు దాదాపు ఖరారైనట్లేనని, నాలుగో పేరుపైనే చర్చ ఎక్కువగా ఉందని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లో చేరేటప్పుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకొంటామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఆయనతోపాటు జి.వివేక్‌కు కూడా హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. వారిద్దరితో పాటు ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకొంటామని ముఖ్యమంత్రి బహిరంగంగానే ప్రకటించారు. ఈ ముగ్గురికి మంత్రివర్గ విస్తరణలో కచ్చితంగా అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. నాలుగోపేరుపైనే చర్చంతా నడుస్తోంది. నిజామాబాద్ జిల్లా నుంచి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి చోటు దక్కవచ్చని తెలుస్తోంది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు.

# బతుకులు ఛిద్రం!

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

**కీహోల్ తెరుచుకోకపోవడంతో..**

పరిశ్రమ ఆవరణలో రెండు యూనిట్లున్నాయి. కార్మికులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఒక షిఫ్టు సాయంత్రం 5గంటలకు పూర్తవుతుంది. దానికి 15 నిమిషాల ముందు ఆటోక్లేవ్ యూనిట్‌లో ఫర్నేస్ కంప్రెషర్ (వాహనాల అద్దాలను తయారుచేసే యంత్రం) పేలినట్లు పరిశ్రమల శాఖ అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. "గ్లాస్ లామినేషన్ ప్రక్రియలో ఫర్నేస్ కంప్రెషర్ పైనఉండే కీహోల్ దానంతటదే తెరుచుకుంటుంది. పీడనం పెరుగుతున్నా అది తెరుచుకోకపోవడంతో ఒత్తిడి ఎక్కువై పేలుడు జరిగినట్లు గుర్తించాం. ఆ సమయంలో యూనిట్‌లో 130 డిగ్రీల ఉష్ణోగత నమోదైంది. 115 మంది కార్మికులు పనిచేస్తున్నారు" అని పేర్కొన్నారు.

**కార్మికులకు రక్షణ కిట్‌లు ఇవ్వకుండానే..**

ప్రమాదకరమైన ఈ యూనిట్‌లో కార్మికులు రక్షణ కిట్‌లు లేకుండానే టీషర్ట్, టోపీలతో పనిచేస్తున్నట్లు పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. ఈ కారణంగానే పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. వారి తాలూకు శరీర భాగాలు తెగిపోయి చెల్లాచెదురుగా పడటంతో అక్కడ భీతావహ వాతావరణం నెలకొంది. మృతులు ఎవరనేది గుర్తించేందుకు చాలా సమయం పట్టిందని పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ... క్షతగాత్రులను హుటాహుటిన ప్రైవేటు ఆసుపత్రికి తరలించామని, మృతులు, బాధితుల కుటుంబాలకు సమాచారం ఇచ్చామన్నారు. డీసీపీ రాజేశ్ మాట్లాడుతూ... యాజమాన్యానికి సంబంధించి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూన్ 29,2024
హైదరాబాద్

## తాసిల్దార్ కార్యాలయంలో ధరణిపై రివ్యూ. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి.



అక్షర విజేత.రామయంపేట
ధరణి ఫైల్ పై శుక్రవారం మెదక్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రమాదేవి రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగిందని రామాయంపేట తహసిల్దార్ రమాదేవి తెలిపారు. ధరణితోపాటు రామాయంపేట పట్టణంలో నుండి నేషనల్ హైవే పై ఎక్కడెక్కడ నుండి రోడ్డు పోతుందని ఆమె సూచారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దరఖాస్తులు పెండింగ్లో ఎట్టి పరిస్థితిలో ఉండరాదని ఆమె అధికారుల సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం చేయాలని ఆమె అధికారులకు ఆదేశాలుగా చేస్తారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడుగా ఎండి.చందుపాషా నియామకం



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం మండల అధ్యక్షులుగా ఇబ్రహీం నగర్ గ్రామానికి చెందిన ఎండి. చాంద్ పాషా ను నియామిస్తూ నియామక పత్రాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,మైనారిటీ జిల్లా అధ్యక్షులు మాలిక్ మజార్ చేతుల మీదుగా అందజేశారు .ఈ కార్యక్రమంలో మీసం నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త కు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని ,పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త సైనికుని వలె పనిచేయాలన్నారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త మీద ఉందన్నారు .నూతనంగా నియామకమైన చాంద్ పాషా మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన జిల్లా అద్యక్షులకు ,సహకరించిన మీసం నాగరాజ్ యాదవ్ ,మండల అధ్యక్షుడు మీసం మహేందర్ కృతజ్ఞతలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో తదితరులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్ ,మైనారిటీ జిల్లా కార్యదర్శి ఎండి.యూసుఫ్ ,నాయకులూ ఉడుత ప్రశాంత్ పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను, పట్టుకున్న పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట
శుక్రవారం రోజు తెల్లవారుజామున ఖాతా వాగులో నుండి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక రవాణా చేస్తున్న.పరమేశ్వర్, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఈ-4944,వి. మహేందర్, ట్రాక్టర్ నెంబర్ టీ ఎస్ 36 ఎం-8126,జి. పరమేశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ నెంబర్ టీ ఎస్ 36ఈ-8077, పై ముగ్గురి నివాసం ఖాతా గ్రామం, మూడు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు ఖాతా గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన రాజగోపాలపేట పోలీసులు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

-గురుకులాలల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి

-ప్రభుత్వం వెంటనే సర్క్యూలర్ జారీ చేయాలి

-టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం సురేష్ గౌడ్




అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం సురేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శు క్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది..క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒకరకంగా ప్రభుత్వంతో..ప్రజలతో మమేకంగా ఉంటూ సర్వీస్ చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులే ప్రధానంగా ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రం, కేంద్రం, జిల్లాతో పాటు మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండడంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యూలర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.

## భక్తిరత్న మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికైన రామకోటి రామరాజు

## గత 25సంవత్సరాల నుండి ఆధ్యాత్మిక సేవలు చేస్తున్న రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :
తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్రల నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన వారికి జాతీయ స్థాయిలో పురస్కారాలను ఈనెల 30న ఆదివారం నాడు కరీంనగర్ లో ప్రధానం చేయనున్నారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారని సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 25సంవత్సరాల నుండి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు గుర్తించి ఇస్తున్నటు వంటి భక్తిరత్న జాతీయ పురస్కారం అన్నారు. పాతికెళ్ళ నుండి నిర్విరామంగా రామ నామమే ప్రాణంగా భావించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది భక్తులచే రామకోటి లిఖింపజేస్తూ వారికి అధ్యాత్మిక, మార్గాన్ని చూపిస్తూ, లోక కళ్యాణార్థం ఎన్నో యజ్ఞ యాగాలు నిర్వహించి. ఎన్నో ధార్మిక, సామాజిక కార్యక్రమాలు చేపట్టారు. భద్రాచల దేవస్థానమే సాక్షాత్తు మరో భక్త రామదాసుగా కీర్తించి ఘనంగా సన్మానించిన గొప్ప రామభక్తుడు రామకోటి రామరాజు అని, ప్రజలను భక్తి మార్గం వైపు మళ్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజు అభినందనీయులు అని అన్నారు.

## మానవత్వం చాటుకున్న - గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ...



అక్షర విజేత గద్వాల్ జూన్ 28/
గద్వాల లోని తన క్యాంప్ కార్యాలయం నుంచి ఇటిక్యాల మండలంలో జరిగే ఒక కార్యక్రమాన్నికి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ వెళుతున్న దారి మార్గంలో పుటాన్ పల్లి స్టేజి దగ్గర రోడ్డు ప్రమాదానికి గురైన బులోరో వాహనం గమనించి, అక్కడ ఏర్పడిన ట్రాఫిక్‌ను క్లేర్ చేయించి,క్షతగాత్రులను అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి ఏరియా ఆసుపత్రికి తరలించి, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని చరవాణి ద్వారా వైద్య సిబ్బందికి సరితమ్మ సూచించారు...

## గద్వాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ధనలక్ష్మి.



అక్షర విజేత గద్వాల్ జూన్ 28 గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రానికి చెందిన యు. ధనలక్ష్మి నియమితులయ్యారు...

## 12వ వార్డు లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్



అక్షర విజేత గద్వాల జూన్ 28/గద్వాల పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ శుక్రవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని మురుగు కాలువలను రోడ్లు విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. మురుగు కాలువలలో ఉన్న మురుగును వెంటనే శు భ్రపరిచేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మురుగు కాల్వలలో ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వేయరాదని సూచించారు. విద్యుత్ స్తంభాలకు ఆనుకుని ఉన్న కంప చెట్లను తొలగించాలని ఆదేశించారు. వార్డులో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గిరిజ బాయ్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంకాళమ్మ వారికి విశేష పూజలు



అక్షరవిజేత,శ్రీశైలం :
లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా సర్కారిసేవగా ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరంపంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం అర్చన ను నిర్వహించబడ్డాయి.

## గాడిదల సంరక్షణ యూనిట్ ను సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు.



అక్షర విజేత: చిగురుమామిడి
చిగురుమామిడి మండలంలో ఉన్న గాడిదల సంరక్షణ యూనిట్ ను కరీంనగర్,సిద్దిపేట రెండు జిల్లాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు ఆచార్య,జయదేవ్ హర్యలు శుక్రవారం సందర్శించారు.నిర్వాహకులు వెంకటేష్,రామ్మోహన్ లను పెంపకం వాటి పోషణంపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.లీటర్ పాలకు 1000 నుండి 1500 రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహం అందితే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సునిత, డిపిఎంలు ప్రవీణ్, విద్యాసాగర్, ఏపిఎం లు శ్రీనివాస్, సంపత్, సీసీలు బిక్షపతి, సత్యనారాయణ, వెంకటమల్లు, సంపత్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ఆటో బోల్తా..



అక్షర విజేత గద్వాల్ జూన్ 28/
జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పుటాన్ పల్లి స్టేజీ సమీపంలో ఓ గుర్తు తెలియని ఆటో అదుపుతప్పి రోడ్డుపైన బోల్తా పడింది. గద్వాల పట్టణంలోని వివిధ హోటలలో మిగిలిఉన్న అన్నాన్ని వరాహాల కోసం సేకరించి బొలెరో వాహనం ద్వారా ఎర్రవల్లికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న గద్వాల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో బొలెరో వాహనాన్ని పక్కకు పెట్టారు. దీంతో వాహనాల రాకపోకులకు ఎలాంటి ఇబ్బందులు జరగలేదు.

## పెద్ద చింతకుంట శ్రీ మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్ ను సివిల్ సప్లయ్ అధికారుల అతి ఉత్సాహంతో సీజ్

### రైస్ మిల్ యజమాని పాండురంగమును జైలుకు పంపించిన అధికారులు

### ఆర్థికంగా మానసికంగా శారీరకంగా పొంగిపోయిన అంటున్న రైస్ మిల్ యజమాని పాండురంగం

### నారైస్ మిల్ నుండి 300 కింటల్లా ధాన్యం గోల్మాల్ చేసిన సివిల్ సప్లై అధికారులు అంటున్న యజమాని





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు ఎలాంటి సిజింగ్ ఆర్డర్ ఇవ్వకుండా తన రైస్ మిల్లును సీజ్ చేసి తనకు ఆర్థిక నష్టం కలిగించారని శ్రీ మహాలక్ష్మీ బిన్ని రైస్ మిల్ యజమాని నోముల పండురంగం తెలిపారు. ఆయన నర్సాపూర్ లొ శుక్రవారంనాడు విలేకరుల సమావేశం నిర్వహించారు.1999 నుండి తాను రైస్ మిల్లును నడుపుతున్నానని 2011 సంవత్సరం లొ రైస్ మిల్లును బాయిల్డ్ మిల్లుగా మార్చనని వివరించారు. 2011 నుండి సిఎమ్మార్ దాన్యం ప్రభుత్వ కొరకు పనిచేస్తూ ఎక్కడ కూడా ఒక కిలో కూడా తేడా రాకుండా అటు ప్రభుత్వానికి ఇటు రైతన్నలకు వాదోడు ఉంటూ మంచి పెరు తెచ్చుకున్నానని తెలిపారు. కొన్ని ప్రకృతి వైపరీత్యాల వల్ల రైస్ మిల్లులో ధాన్యం తడిపోయిన తన సొంత ఆస్తి అమ్ముకొని కూడా రైతులకు నష్టం కలిగించలేదని చెప్పారు. రైస్ మిల్లు సీజ్ చెయ్యడం వల్ల 80 కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు జీవనోపాధి కోల్పోయారని ఆవేదన చెందారు. ఈ సంవత్సరం మార్చి 12 వ తేదీన పెద్ద చింత కుంట శివారులో ఉన్న తన బిన్ని రైస్ మిల్లును అధికారులు సీజ్ చేస్తూ తన పై అక్రమంగా కేసులు నమోదు చేశారని అన్నారు. తనను జైలుకు కూడా పంపారని చెప్పారు. తన రైస్ మిల్లుకు అక్రమంగా తాళం వేశారని అట్టి తాళం అధికారులు తొలిగించే వరకు తాను తియ్యనని అన్నారు. ఈ విషయం పై తాను కోర్టుకు వెళ్లనున్నట్టు పాండురంగం తెలిపారు. తాను ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా చితికిపోయానని ఆయన నిస్సహాయత తెలియజేశారు. తానెప్పుడూ డిఫాల్ట్ కాలేదని సివిల్ సప్లయి అధికారులు తన మిల్లును ఎందుకు సీజ్ చేశారో తనకు ఇప్పటి వరకు అర్థం కావడం లేదని అన్నారు. తన మిల్లు లోని ధాన్యాన్ని తాను లేనప్పుడు లిఫ్ట్ చేసి వేరే రైస్ మిల్లులకు తరలించారని ఆరోపించారు. 5 లక్షల లంచం తీసుకొని ఒక లారీ బియ్యం వితౌట్ వే బిల్లు లేకుండా సాయి వేంకటేశ్వర రైస్ మిల్లుకు తరలించారని తనకు సమాచారం ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారానికి ఎలాంటి బిల్లులు కానీ ఆధారాలు గాని లేకుండా అధికారులు చేశారని విమర్శించారు. ఎలాంటి సమాచారం లేకుండా చేసిన దాన్యం తరలింపులో ఎన్నో అవకతవకలు జరిగినట్టు తాను గుర్తించానని తెలిపారు. 650 క్వింటాల్లు బియ్యం ఉంటే 350 క్వింటాళ్ల బియ్యనికే రిసిప్ట్ ఇచ్చారని మిగతా బియ్యం మాయం చేశారని చెప్పారు. ఇలాంటి తప్పుడు పనులు ఎవరు చేసిన మానుకోవాలని తాను కోర్టును ఆశ్రయించి ఆర్థిక నష్టం, పరువు నష్టం దావా వేస్తానని హితవుపలికారు. ఇట్టివిషయాన్ని తనకు జరిగిన అన్యాయం గురించి తెలుసుకునేందుకు ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడానని అధికారులు సరిగా స్పందించక పోవడంతో సివిల్ సప్లయి కార్యాలయానికి నేరుగా వెళ్లానని చెప్పారు. అక్కడ అధికారులు తనను తీర్వాంగ అవమాన పరిచారని పాండురంగం ఆవేదన చెందాడు. ఇట్టివిషయాన్ని వదిలేది లేదని తనకు జరిగిన అన్యాయం గురించి కోర్టు ను ఆశ్రయించానని ఆయన చెప్పారు. మరొక విషయం ఏమిటంటే తనపై కేసు చేసేటప్పుడు ఎలాంటి పంచనామా చెయ్యకుండా కేసు చేసారని ఇట్టి విషయం పై కూడా కోర్టు మెట్లు ఎక్కుతానని ఆయన తెలిపారు. ఇప్పటి కైన ప్రభుత్వం కానీ, అధికారులు కాని, మిల్లర్లు కాని తనకు ఎలాంటి ఆర్థిక నష్టం చేయకండని వేడుకున్నాడు. తనకు త్వభుత్వాన్ని మోసం చెయ్యాలనే ఉద్యేషం లేదని తన సొంత ఆస్తి అమ్మి అయిన సరే రైతులకు న్యాయం చేస్తా నని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ కు చెందిన . ఎం .చంద్రకళ %ఔ/ూ% శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కొరకు ఆర్థిక స్తోమత లేక మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు ద్వారా అభ్యర్థించగా , 1,50,000/- అక్షరాల ఒక లక్ష యాభై వేల రూపాయలు మాత్రమే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్ఓసి మంజూరు చేయించి ఆ చెక్కుని ఈరోజు లబ్ధిదారుల కుటుంబ సభ్యులుకు అందజేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ. ఇబ్రామ్ శేఖర్ , బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి



అక్షర విజేత:చిగురుమామిడి :
చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక జడ్పీటీసీ సభ్యులు శుక్రవారం రోజు పరిశీలించారు. పి.ఎచ్.సి డ్యూటీ డాక్టర్ తో సమావేశమై సబ్ సెంటర్లలో, గ్రామాల్లో వైద్య సిబ్బంది సమయ పాలన పాటించేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ఈ వర్ష కాల సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విరోచనాలు, మలేరియా, డెంగి లాంటి విష జ్వరాలు సోకకుండా జాగ్రత్తతో వ్యవహారించాలన్నారు. దోమల నివారణకు మురికి కాలువలు, పరిసరాల పరిశుభ్రత పాటించడములో ప్రజలకు అందుబాటులో ఉంటూ తగు సూచనలివ్వాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పరిస్థితుల పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో మంచి నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ కలపడం తరుచు చేపట్టాలన్నారు. ప్రజలందరు త్రాగు నీరు కలుషితం కాకుండా చూడాలనీ, నిత్యం కాచి చల్లార్చిన నీళ్లు మాత్రమే తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రతతోనే రోగాలు రాకుండా నివారించగలమని, ఇది ప్రజలందరి సామాజిక భాధ్యత అన్నారు. ప్రభుత్వ దవాఖానలో 55 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తారని, ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంట మాజీ ఎంపీటీసీలు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మా రెడ్డి, పోటు మల్లారెడ్డి వైద్యాధికారిణి డా. మాధురి, డా. అప్సానా, ఫార్మసిస్ట్ బి రామేశ్వరం, స్టాఫ్ నర్సు కే. భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి మాజీ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు జయంతి వేడుకలను మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతు దేశం ఆర్థిక మందగమనంలో ఉన్నప్పుడు ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ను ఆర్థిక మంత్రిగా పీవీ నరసింహారావు బాధ్యతలను అప్పగించారు. ఇరువురు ఆర్థిక సంస్కరణల ద్వారా భారతదేశాన్ని సు సంపన్నం వైపు నడిపించిన మాజీ ప్రధాని దివంగత పీవీ నర్సరావు అని భారతదేశం ఆర్థిక పరివర్తన నిర్మాణానికి ఆయన చేసిన కృషి ఎల్లకాలం గౌరవించబడుతుందన్నారు. కార్యక్రమంలో బండారు నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల వెంకట నరసయ్య,శీలం వెంకటరామిరెడ్డి, గుడేటి బాబురావు,కడియం శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ బాణావత్ శ్రీను,బుర్ర వెంకటనారాయణ,జనార్ధన్, దేవరకొండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



అక్షర విజేత NEWS

SUBSCRIBE ENABLE NOTIFICATION

విజేత

శనివారం జూన్ 29,2024

హైదరాబాద్

## జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ సంఘం ఆఫీసులో విలేకరుల సమావేశంలో కొత్తపల్లి .



అక్షర విజేత గద్వాల్

ఆంజనేయులు అధ్యక్షుడు మాట్లాడుతులి రాష్ట్ర ప్రభుత్వం భూములు, ఆస్తుల కొనుగోలు దారులకు రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచడం బాధాకరమైన విషయం అన్న కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)... గద్వాల పట్టణ రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు మళ్లీ పెరగనున్నాయి అన్ని వస్తున్న వార్తలు సామాన్య, మధ్యతరగతి ప్రజలని బెంబేలెత్తిస్తున్నాయి, ఇప్పటికే గతంలో గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో భూములు, ఆస్తుల కొనుగోలు పై రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి అవస్థలకు గురిచేసాయని మరొకసారి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ చార్జీలు పెంచుతుందని వస్తున్న వార్తలు సామాన్య ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలకు, ఏజెంట్లకు ఇబ్బందులకు గురి అవుతారు అని , ఈ యొక్క భూములు, ఆస్తుల కొనుగోలు అమ్మకాలపై కొన్ని లక్షల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలకి వీటి యొక్క రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచడంతో ఎన్నో ఇబ్బందులకు గురి అవ్వాల్సి వస్తుందని అన్ని అంటున్నారు, సామాన్య ప్రజలు కాయకష్టం చేసి కొంత డబ్బును కూడా పెట్టుకుని ఆ డబ్బుతో వారి పిల్లలకై ఇళ్ల స్థలాలు కొనాలన్నా ఇల్లు కొనాలన్నా నేడు కలగా మిగిలిపోయే పరిస్థితి నెలకొంటుందని దీనిపై ప్రభుత్వం ఆలోచించి సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని రిజిస్ట్రేషన్ ఫీజులు పెంపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు.
వీటిపై ఆధారపడి ఏజెంట్ కుటుంబాలు ఇప్పటికే సరైన రిజిస్ట్రేషన్స్ లేక ఆర్థికంగా దెబ్బతిని వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై మరొకసారి ఆలోచించి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి)...

## అనారోగ్యంతో మరణించిన బిఆర్ఎస్ నాయకురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన కొత్త శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత: చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలోనీ రామంచ గ్రామలో బిఆర్ఎస్ మహిళ గ్రామ శాఖ అధ్యక్షురాలు సిద్దెంకి సారవ్వ ఇటీవల హార్ట్ టాక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,మాజీ మండల రైతు కో ఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, లు పరామర్శించారు వీరి వెంట రామంచ గ్రామ శాఖ అధ్యక్షులు గీట్ల తిరుపతి రెడ్డి, రామంచ సర్పంచ్ మాధవి తిరుపతి,ఉప సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, మానేటి మురలీధర్ రెడ్డి, గుంటి తిరుపతి, మాజీ సర్పంచ్ పెరలా తిరుపతి రావు, కూన రాజమొగిలి, పైస కనుకయ్య, బోయిని తిరుపతి, పైస కొమురయ్య, పెద్ది సంపత్, రాచకొండ సంపత్, సిద్దెంకి రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మండల కేంద్రాన్ని అకస్మిత తనిఖీ

**డాక్టర్ ప్రియాంక పై ఆరోపణ చేసిన గ్రామ ప్రజలు**

**డాక్టర్లు సమయానికి రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న రోగులు**

**గ్రామంలో వీధిలైట్లు లేవని గ్రామ ప్రజల ఆరోపణ**

**గ్రామ సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాలు**







అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రాన్ని శుక్రవారం నాడు ఆకస్మిత తనిఖీలు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అతనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలకు వర్షాకాలంలో పరిసరాలలో నిలువ నీళ్లు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా ఇంటి ముందు ఉన్నటువంటి నీటితోట్లను,నీళ్లు నిలువ ఉంచుకునే డ్రమ్ములను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఇదే కాకుండా వర్షాకాలంలో మిద్దెల మీద పాత టైర్లు,కుండలు,కొబ్బరి చిప్పలు,రోళ్ళు,బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టడం వల్ల దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ,చికెన్ గున్యా,మలేరియా వంటి వ్యాధులు వస్తాయి. కాబట్టి నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ,అంగన్వాడి,ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే,దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. వెంటనే సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తుండగా ఆరోగ్య కేంద్రానికి వచ్చేటువంటి ప్రజలకు డాక్టర్లు సరైన వైద్యం అందించడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు. అదేవిధంగా ఉన్నతాధికారి అయినటువంటి డాక్టర్ ప్రియాంక సమయానికి రాకుండా 12 గంటల సమయంలో వచ్చి అరగంట సేపు మాత్రమే ఉంటుందన్నారు. డాక్టర్ ప్రియాంకకు ప్రవేట్ ఆరోగ్య కేంద్రం ఉండడం వలన సమయానికి రాకుండా గర్భిణీ స్త్రీలను ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఉదయం వచ్చి వేచి చూసి వెళ్ళిపోయే పరిస్థితి గర్భిణీ స్త్రీలకు ఏర్పడిందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.సిపిఎం పార్టీ మండల నాయకులు ఆశన్న,ఈశ్వర్ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా వివిధ గ్రామాల నుండి వచ్చేటువంటి ప్రజలకు బస్సు సౌకర్యం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునేటువంటి పేద విద్యార్థులకు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే కాకుండా సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల,సిబ్బంది లేక,డాక్టర్లు ఇక్కడ ఉండకపోవడం వల్ల రోగులు అనేకమైన ఇబ్బందుల పాలవుతున్నారని మీసాల రామన్న మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అధికారులకు వివరించారు. మొదటిసారి వీపనగండ్ల మండల కేంద్రానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,అతనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కు గ్రామ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది, గ్రామ సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టెలికాం వినియోగదారులకు భారత టెలికాం ప్రాధికారత సంస్థ.....

**,ట్రాయ్ కాగ్ అధ్వర్యంలో టెలికాం వినియోగదారులకు అవగాహన సదస్సు......**

అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:




కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా,సిర్పూర్ కాకజ్ నగర్, విద్యాదర్ హైస్కూల్ లో 29జూన్ 2024న తెలంగాణ రాష్టం టెలికాం వినియోగాదారులకు అవగాహనా సదస్సు ట్రాయ్ కాగ్ తెలంగాణా రాష్ట్ర సభ్యురాలు కల్లెపు శోభారాణి తెలిపారు. టెలికాం వినియోగదారుల హక్కులు, వారి ప్రయోజనాలు కాపాడేందుకు భారత టెలికాం ప్రాధికారత సంస్థ ప్రధాన భూమిక పోషిస్తుంది. శనివారం రోజున మధ్యాహ్నం 2-30 గంటలకు 29జూన్2024 తేదిన కొమురంబీమ్ ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ కాకజ్ నగర్ పట్టణం, విధ్యాదర్ హైస్కూల్ తెలంగాణ రాష్టం నందు వివిధ టెలికాం సెల్యులార్ సంస్థల ప్రతినిధులతో అవాహగన సదస్సు ఉంటుందని,ఈ సందర్భంగా వినియోగదారులు వివిధ టెలికాం సంబదిత సందేశాల నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వరంగ సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్ తో పాటు ఎయిర్ టెల్, ఓడాఫోన్, రిలియన్స్, జీయో, ఐడియా మరియు తదితర సంస్థల సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరికీ పిర్యాదులు చేయాలనే అంశాలపై సదస్సు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ సదావక శాన్ని ప్రతి ఒక్క టెలికాం వినియోగదారులు, విద్యార్థులు, ఎన్.జి.ఓ ప్రముకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొని మరిన్ని నాణ్యమైన సేవలు పొందే ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని ఆమే తెలిపారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూప దేవి మృతిచెందగా, శుక్రవారం హైదరాబాదులోని అల్వాల్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ టీపీసీసి సీనియర్ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిసిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు కటుకం మృత్యుంజయం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు దిండిగాల మధు లు, చొప్పదండి మండల పాత్రికేయులు రమణ సాగర్ సిపల్లి శ్రీనివాస్ రాజేందర్ గుణశేఖర్ సతీష్ లు పరామర్శించి, ఎమ్మెల్యే సతీమణి రూప దేవి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, ముత్యం శంకర్, పాత్రికేయులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ,ఈరోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 30 చెక్కులును,..అదేవిధంగా జల్పల్లి మున్సిపాలిటీలో 46 కల్యాణ లక్ష్మి, షాదీ, ముబారక్ చెక్కుల ను పంపిణీ చేయడం జరిగిందని అంతేకాకుండా ఇప్పుడు పంపిణీ చేసిన లబ్ధిదారులకు కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా వారికి తులం బంగారం కచ్చితంగా అందరికీ అందే విధంగా చూడాలని తక్షణమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
అదేవిధంగా ఎన్నికల కంటే ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మహేశ్వరం నియోజకవర్గము మౌలిక సదుపాయాల నిమిత్తం స్పెషల్ ఫండ్ మంజూరు చేయడం జరిగిందని ఎన్నికల కోడ్ ఉన్నందున ఆ యొక్క పనులు ప్రారంభించలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ యొక్క ఫండ్ ను రద్దు చేసిందని, ఆ యొక్క రద్దు చేసిన 250 కోట్లకు నిధులకు ఇంకో 25%వా% కలిపి 500 కోట్లు మంజూరు చేయవలసిందిగా, ఇది రాజకీయ విమర్శ కాదు,.. అభివృద్ధిని అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి,ని కోరారు,ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్లు కోఆప్షన్ సభ్యులు, మరియు జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడులు



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలం రాగంపేట గ్రామం లో11 లీటర్ల గుడుంబా పట్టివేతఇద్దరి పై కేసువచ్చిన సమాచారం మేరకు చొప్పదండి రాగంపేట గ్రామం లో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, కరీంనగర్ సిఐ, కే.నాగేశ్వరరావు అధ్వర్యంలో జరిగిన దాడులలో11లీటర్ల గుడుంబా స్వాధీన పరచుకుని ఇద్దరు నిందితుల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.బాసరవేని శ్రీనివాస్,రాగంపేట ఇస్లవత్ కేవ్లనాయక్,బంజరుపల్లి,ధర్మారంవ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు వారిని స్థానిక ఎక్సైజ్ స్టేషన్,కరీంనగర్ రూరల్ వారికి అప్పగించడమైనది.ఈ దాడులల మోసిన్ కుమార్ యాదవ్,ఖాసింబి, కమలాకర్ ,కమలుద్దిన్, సంతోష్ పాల్గొన్నార

# నూతన కలెక్టర్ రాహుల్ శర్మకు ఘనసన్మానం

## -శాలువాతో సత్కరిస్తున్న మహిళ సంఘం నాయకురాలు చెక్క స్వప్న



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి తొలిసారిగా వచ్చిన నూతన కలెక్టర్ రాహుల్ శర్మను మహిళా సంఘం నాయకురాల్లు చెక్క స్వప్న, దోమ్మటి కవితలు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయన మండలానికి చెందిన ఆరేపల్లి, ఇస్సిపేట గ్రామాలలోని పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి వచ్చిన క్రమంలో మహిళా సంఘం నాయకురాల్లు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలను విడుదల చేయాలి

## కుకునూరు పల్లి గ్రామ పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు బోగిసాయి కుమార్



అక్షర విజేత కొండపాక
గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని కుకునూరు పల్లి మండల గ్రామపంచాయతీ కార్మికుల అధ్యక్షుడు భోగి సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.గత 8 నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని అప్పులు తీసుకువచ్చి కుటుంబాలను పోషించుకుంటున్నామని మండలంలో 60 మంది పైగా గ్రామపంచాయతీ సిబ్బంది విధులలో ఉన్నారని వారికి వెంటనే వేతనాలను చెల్లించాలని సాయికుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మాకు వచ్చే అరకొర వేతనాలను నెలల తరబడిచెల్లించడం లేదని కుటుంబాల పోషణ భారంగా మారిందని, ప్రతిరోజు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ఉదయం నుండి సాయంకాలం వరకు గ్రామం కోసం పాటుపడుతున్న మాకు వేతనాలు సకాలంలో చెల్లించాలని మా సమస్యలపై ప్రభుత్వ అధికారులు స్పందించి మాకు వేతనాలు అందే విధంగా చూడాలని ఆయన కోరారు

# అర్బన్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ ఇచ్చింది గాడిద గుడ్డు

## -ధన్ పాల్ సూర్యనారాయణ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది గాడిద గుడ్డ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన గాలికి వదిలేసి, ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాడని, ముఖ్య మంత్రి సిటు కాపాడుకోవడం కోసం గడిచిన ఆరు నెలలలో 11 సార్లు ఢిల్లీకి పోయి సోనియా, రాహుల్ చుట్టూ తిరగడానికే సరిపోయిందని, గత ప్రభుత్వం చేసిన విధ్యుత్ కొనుగోలు కుంభకోనం, కాళేశ్వరం కుంభకోనం, గొర్రెల పంపిణిలో కుంభకోనం, ఫోన్ టాపింగ్ కుంభకోనల నుండి మాజీ సీఎం కెసిఆర్ ను కాపాడటానికి, బీఆర్ఎస్ ను కాంగ్రెస్ లో విలీనం చేయడానికి సోనియాతో రేవంత్ పావులు కదుపుతున్నారని ఆయన ఆరోపించారు. కీలకమైన శాఖలను రేవంత్ తన దగ్గర పెట్టుకొని విద్యారంగ సమస్యలు గాలికి వదిలి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలికసౌకర్యల కల్పించలేని దుస్థితి ఉందని, ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న వాటిపై చర్యలు లెవని అన్నారు. సీఎం రేవంత్, డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క్ సొంత నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా ఇంటిగ్రేట్ స్కూల్స్ నిర్మాణం జరుగుతుందని, అర్బన్ నియోజకవర్గంలో నేటికీ కనీస మౌలిక సౌకర్యాల కల్పన లేదని, ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తే పోలీసులు ఏబీవీపీ కార్యకర్తల పైన దాడి చేసి కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ కి గులాంగిరి చేస్తే అంటే జిల్లా విడిచిపెట్టి వెళ్ళండి అని హెచ్చరిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ హెూం శాఖను దగ్గర పెట్టుకొని, రాష్ట్రంలో శాంతి భద్రత పైన దృష్టి పెట్టకుండా ప్రశ్నించే గొంతును అణచివేయాలని చుస్తే ఊరుకోమన్నారు. నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణ రావు సొంత జిల్లాలో చెంచు మహిళను అతికిరతకంగా మానభంగం చేసిన పరిస్థితి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎట్లా ఉందంటే మూడు హత్యలు, ఆరు మానభంగాలు అన్నట్లు ఉందని దుయ్యాబట్టారు. పార్టీ ఫిరాయింపుల పైన ఉన్న శ్రద్ధ ప్రజలపైన, పాలన పైన ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామిలను వంద రోజుల్లో అమలు చేస్తానన్నాని గద్దెనెక్కిన కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్, ఆరు నెలలు గడుస్తున్న ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేయాలేదని అన్నారు. రైతులు వానాకాలం పంటకు సిద్ధం అవుతున్న, ఇప్పటివరకు రైతు భరోసా పై క్లారిటీ లేదని, పంట బోనస్ 500 గ్యారంటీకి దిక్కే లేదని ఆయన ఏద్దేవా చేసారు. రైతు రుణమాఫీ అని చెప్పి కాలయాపన చేస్తూ రైతులను మభ్యేపెడుతున్నారని, రుణమాఫీకి ఎటువంటి షరతులు లేకుండా ఏక కాలంలో రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేయాలనీ బీజేపి డిమాండ్ చేస్తుందన్నారు. నియోజకవర్గాల విషయానికి వస్తే ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలె అని, అర్బన్ నియోజకవర్గనికి రేవంత్ ఇచ్చింది గాడిద గుడ్డు అని ఏద్దేవ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్నా అభివృద్ధి కార్యక్రమాలను కూడా నిలిపివేసిందన్నారు. ఎంఐఎం పార్టీ అధినేత ఒవైసీ పార్లమెంట్ సాక్షిగా జై పాలస్తినా అనడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ దేశ రాజ్యాంగాన్ని అవహేళన చేసిన ఒవైసీ క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మునిసిపల్ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సేవలు మరువలేనివి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సేవలు మరులేనివని మానాల మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్ లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ నర్సింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా,దేశ ప్రధానిగా ప్రజలకు చేసిన సేవలు, సంస్కరణలు ఎన్నటికీ మారువలేనివని అన్నారు. భూ సంస్కరణల ద్వారా అందరికీ భూమి అందాలని చూసిన కార్యక్రమం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని, దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభినంగా ఉన్న సమయంలో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన పీవీ నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణల ద్వారా దేశం, ప్రపంచంలో అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. ప్రజలు బాగుండాలంటే పాలకులు ఏ విధంగా వుండాలో అని చూయించిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన అన్నారు. పీవీ నర్సింహారావు ఆశయాలను, ఆలోచనలు యువత ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ పీవీ నర్సింహారావు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, జిల్లా ఎన్.ఎస్.య.ఐ అధ్యక్షులు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కేశ రాజు,సాయి కిరణ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

## హరీష్ రావుకు సవాల్ విసిరిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



అక్షర విజేత:అచ్చంపేట
మాజీ మంత్రి హరీష్ రావుకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో బీజేపీ కి మెజారిటీ ఎలా వచ్చిందని మాజీ మంత్రి హరీష్ రావు విచక్షణ రహితంగా నిరాధారమైన ఆరోపణలు చేయడం మాని, తన ఆరోపణలను నిరూపించాలని అన్నారు లేదంటే హరీష్ రావు రాజకీయ సన్యాసం తీసుకోవాలని తెలియజేశారు.ఒకవేళ హరీష్ రావు నిరూపిస్తే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానే అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సవాల్ విసిరారు.ఈ సందర్భంగా శుక్రవారం అచ్చంపేట పట్టణంలో ప్రజా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో బీజేపీ మెజార్టీ అధికం వచ్చిందని హరీష్ రావు చేసిన ఆరోపణలు నిజం లేదన్నారు.హరీష్ రావు తన స్థాయిని మించి ఆరోపణలు చేయడం సరికాదని హేచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రజాక్షేత్రంలో ప్రజల నుండి పుట్టుకొచ్చిన నాయకుడని జెడ్పిటిసి నుండి సీఎం వరకు అంచలంచెలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అయ్యాడని తెలియజేశారు. రానున్న రెండు నెలల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగైపోతుందని.ఆ పార్టీని బిజెపి పార్టీలో విలీనం చేక తప్పదని ఆ క్రమంలో హరీష్ రావు ముందుగా బిజెపి పార్టీలో పంపి తర్వాత కేసీఆర్ కూడా బీజేపీలో తన పార్టీని విలనం చేస్తారని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మంత్రియా నాయక్,ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ రామనాథం,బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతరెడ్డి,పండిత్ రావు, హరి నారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో రోడ్ మరమ్మతులు




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని ఖాలీల్వాడి హాస్పిటల్స్ తో నిత్యం రద్దిగా ఉండే ప్రాంతంలో అత్యవసర సమయంలో అంబులెన్సు వంటి వాహనాలకు, నగర ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, వెంటనే స్పందించి మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి వెంటనే రోడ్డు మరమత్తులు చేపట్టాలని ఆదేశించారు. లేని యెడల తన స్వంత నిధులతో రోడ్డు మరమత్తులు చేపిస్తానని తెలపడంతో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారాలు నగరంలో రోడ్డు మరమత్తులు చేపించడం జరిగింది.

# రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన నిజామాబాద్ వైద్య విద్యార్థులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర స్థాయి మానసిక వైద్యుల సదస్సు ఈ నెల 22, 23న జరగగా క్వీజ్ పోటిల్లో నిజామాబాద్ వైద్య విద్యార్థులు సూర్య, అబ్దుల్ రఫీ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. ఈ పోటిలో రాష్ట్రంలోని సుమారు 35 వైద్య కళాశాలల విద్యార్థులతో వీరు పోటీపడ్డారు. వీరు బెంగళూరులో జరిగే సౌత్ జోన్ పోటిలకు తెలంగాణ తరఫున ఎంపికయ్యారు. వీరిని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ శివప్రసాద్, మానసిక వైద్యులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూన్ 29,2024
హైదరాబాద్


## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం వద్ద రైతుల ఆధ్వర్యంలో పూజలు



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

బాసరమైన సరస్వతి అమ్మవారికి శుక్రవారం రైతులు వస్తువుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రతి ఏటా పంటలు సాగు చేసే సమయంలో పూజలు నిర్వహించడం ఆనవాయితీ రైతులు తెలిపారు సందర్భంగా అమ్మవార్లకు చీర సమర్పించారు అనంతరం మహా అన్నదానం ఊరి బండార చేపట్టారు కార్యక్రమంలో అర్చకులు భక్తులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

### ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్.



అక్షర విజేత.రామాయంపేట

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఇలాంటి సమస్యలు తెలుసుకుని సమస్యలు ఉన్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేకమంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, పరిస్థితుల కు భయపడి వారి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించడానికి ముగ్గు చూపుతున్నారని, దీని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వా తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంపత్, భాను, అఖిల్, అక్షయ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం ముత్యంపేట గ్రామం దిగువ కొండగట్టు బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉండడంతో స్థానికులు ఇచ్చిన సమాచార మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మృతుడి వివరాలు తెలియకపోవడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచారు.మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 60 లోపు ఉంటుందని.27 తేదీ గురువారం జగిత్యాల నుండి కొండగట్టుకు వచ్చినట్టు స్థానికులు తెలిపారని మృతుడిని గుర్తుపట్టిన వారు ఎవరైనా సీఐ నీలం రవి 8712656818,ఎస్సై కుమారస్వామి 8712656830 పోలీసులకు ఫోన్ చేసి తెలియజేయాలని ప్రకటనలో తెలిపారు.

## అప్రకటిత ఎమర్జెన్సీ మోడీ మార్క్. కొత్త నేరచట్టాలని రద్దు చేయాలి- డి హరినాథ్.

అక్షర విజేత :చింతలపూడి.

రాష్ట్రపతి ప్రసంగం నుండి స్పీకర్ వరకుఎమర్జెన్సీ 50 ఏళ్ల చీకటి రోజులు నేడు మరల గుర్తు చేస్తూ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని , ఎన్ డి ఏ దేశంలో అప్రకటితఎమర్జెన్సీ అమలు చేస్తోందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. హరినాథ్ విమర్శించారు. కొత్త నేరచట్టాలను తెచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తున్నారన్నారు. నేర చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్త నిరసనలకు ప్రజాస్వామ్య పౌరహక్కుల నేతలు సిద్ధమవుతున్నారని హరినాథ్ అన్నారు. కాశ్మీర్ నుండి మణిపూర్ వరకు గోద్రాఅల్లర్ల తో ప్రారంభమై నేడు నీట్ కుంభకోణం మోడీని వెంటాడుతున్నాయన్నారు.గుజరాత్ నమూనా అంటూ ఊదరగొట్టిన మోడీ అమిత్ షా దశాబ్దంగా చేస్తున్న నరమేధం రక్తపు మరకలను ఎమర్జెన్సీ బూచి చూపి తుడిచి వేయలేరని హరినాథ్ అన్నారు. .మోడీ అమిత్ షా పాలన బిల్కిస్ భాను కేసులో ముద్దాయిలను స్వాగత సత్కారాలతో విడుదల చేయటం, డేరా బాబా లాంటి వారికి ఫెరోల్ ఇవ్వటం, గోవిందపన్సారే, స్టాన్ స్వామి లాంటి వారి ప్రాణాలను హరించి, భీమా కోరేగావ్ కేసులో ప్రొఫెసర్ సాయిబాబా లాంటి వారిని ఆరు సంవత్సరాలు నేరం నిరూపణ కాకుండానే నిర్బంధించటం, వరవర్రావు, సుధా భరద్వాజ్, అత్యున్నత న్యాయస్థానం సుప్రీం ఆదేశాలతో విడుదల చేయటం మాయని మచ్చలుగా మిగిలిపోతాయి. .ప్రాథమిక హక్కులను కాలరాసేలా ఉపా ,దేశ ద్రోహం, మనీ లాండరింగ్ చట్టాలను రాజ్యాంగ విరుద్ధంగా సవరించారు. సెక్షన్ 124%ఖ% చేర్చి రాజద్రోహం నేరాన్ని శిక్షార్హంచేశారు. . డాక్టర్ నరేంద్ర దబోల్కర్ ,కామ్రేడ్ గోవిందపన్సారే, ప్రొఫెసర్ ఎం ఎం కల్బుర్గి, గౌరీ లంకేష్ ప్రాణాలను బలిగొన్నారు.బిజెపి అధికారాన్ని అడ్డుపెట్టుకొనిఈ డి, సి బి ఐ , ఐటీ దాడులకు పాల్పడి నిందితుల నుండికోట్ల రూపాయలు ఎలక్ట్రోరల్ బాండ్స్ ద్వారా లబ్ధి పొంది వాషింగ్ మిషన్ లో శుద్ధిచేసి పార్టీలో చేర్చుకొని వారిపై కేసులను రద్దు చేస్తున్నారు.. లోక్సభలో ఒక్క పార్లమెంటు సభ్యుని మద్దతు తగ్గి పార్టీ ఫిరాయింపు ద్వారా తన పదవి నిలబెట్టుకోవటానికి ఇష్టపడక ప్రధాని పదవికి రాజీనామా చేసి అటల్ బీహారీ వాజ్పేయి నైతికవిలువలకు కట్టుబడ్డారు. మోడీఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ,కర్ణాటక, గోవా కొన్ని ఈశాన్య రాష్ట్రాల్లో కూలదొయటం, మాయని మచ్చ కాదా?. అజిత్ పవార్ ఏకనాథ్ షిండే లాంటి ఫిరాయింపుదారులతో వీరినీచ సంస్కృతి బయటపడింది.దేశంలో మూడోసారి అధికారం చేపట్టిన మోడీ ప్రాంతీయ పార్టీల మధ్య వైరుధ్యాలను సొమ్ము చేసుకునిబుల్డోజర్ ఫాసిస్ట్ పాలన ఎన్నాళ్ళో చేయలేరన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ కూటమి జగన్ ఓడించినా కేంద్రంలో స్పీకర్ విషయంలో ఎన్ డి ఏ ను బేషరతుగా బలపరచటం లొంగుబాటు రాజకీయం కాదా అని హరినాథ్ ప్రశ్నించారు.2024 ఎన్నికల్లో ప్రజలు మోడీ వ్యతిరేక తీర్పునిచ్చారు. భారతదేశ ప్రజలులౌకిక, ఫెడరల్ స్ఫూర్తిని, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని హరించే పాలకులకు బుద్ధి చెప్పే బలమైన ప్రతిపక్ష ఇండియా కూటమిని గెలిపించారన్నారు.

## మాజీ ప్రధాని పీవీకి ఢిల్లీలో నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి

అక్షర విజేత ఖమ్మం



ఖమ్మం: మాజీ ప్రధాన మంత్రి పీవీ.నరసింహారావు 103వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘన నివాళి అర్పించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి పీవీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..జాతీయ రాజకీయాలలో అపర చాణక్యుడిగా పేరొందారని తెలిపారు. పీవీ తన సరళీకృత ఆర్థిక విధానాలతో ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేశారని చెప్పారు. బహుభాషా కోవిధుడని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. దేశం పక్షాన గొప్ప ఆర్థిక వేత్తగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి ఉత్సవం

### పీ వీ స్ఫూర్తితో పేదలు లేని సమాజ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి,చర్యలు తీసుకోవాలి

## జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ

అక్షర విజేత మహేశ్వరం



ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ప్రజలకు ఆర్థిక ఫలాలు అందించాలనే లక్ష్యంతో భారత రత్న పీ వీ నర్సింహా రావు సరళీకృత ఆర్థిక విధానాలు తీసుకుని వచ్చారని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. పీవీని స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలు లేని సమాజ నిర్మాణం కోసం పథకాలు చేపట్టాలని ఆయన సూచించారు.భారత రత్న మాజీ ప్రధాన మంత్రి,స్వర్గీయ పి. వి. నరసింహ రావు 103 వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావు గౌడ, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోల్కొండ రత్నం, జాతీయ అధికార ప్రతినిధి కుమారి యామిని లక్ష్మి, జేఎస్టీయూసీ కార్యదర్శులు సుగురు శ్రీనివాస్, మాటూరి కృష్ణ మోహన్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కాసాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధాని పి. వి. ని ఘోరంగా అవమానించారాని, జయంతి ఉత్సవం చాలా పేలవంగా, ఎవరో ఒకళ్ళు, ఇద్దరు మంత్రులు తప్ప ఎవరూ రాలేదన్నారు. కోలాహలంగా ఉండాల్సిన పి. వి. ఘాట్ నిర్మానుష్యంగా ఉండడం ఏంటని? దీనికి తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కనీసం ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉందని, తప్పులని సరిదిద్దుకోవాలని ఘాటుగా స్పందించారు కాసాని.

## గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



అక్షర విజేత పటాన్చెరు

పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని శుక్రవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్ధి గణపతి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, ఎంపీటీసీ రాజు, ఆలయ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఎమ్మెల్యే కుమారుడు గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జూమ్ మీటింగ్ ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్స్ కు నిపుణుల చే కౌన్సెలింగ్



అక్షర విజేత సిద్దిపేట

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్త్రీల రక్షణ కోసం 24 గంటలు మహిళా నేస్తంగా పనిచేస్తున్నటువంటి షీటీమ్స్ గత మూడు నెలల కాలంలో అమ్మాయిలను వేధింపులకు గురిచేసిన ఈవ్ టీజర్స్ ఆకతాయిలు మరియు వేధింపులకు గురి చేస్తూ షి టీమ్స్ కు ప్రత్యక్షంగా పట్టుబడిన ఈవ్ టీజర్స్ మొత్తం 47 మందిని పిలిపించి వారికీ శుక్రవారం రోజు న సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట, గజ్వేల్ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో మహిళా భద్రతా విభాగం ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్ కు చెందిన నిపుణులచే నిర్వహించిన జూమ్ మీటింగ్ ద్వారా ఆన్లైన్ లో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం లో మహిళలను ఎలా గౌరవించాలి, వారి పట్ల ప్రవర్తించవలసిన తీరు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం ఎలాంటి శిక్షలకు గురి అవుతారు, సమాజంలో మహిళలను గౌరవిస్తూ బాధ్యత గల పౌరునిగా ఎలా జీవించాలి మొదలగు ఈ విషయాల పై వారికి అవగాహనా కల్పించడం జరిగింది. ఆడవారి పట్ల బాధ్యతగా, మర్యాదగా నడుచుకోవాలని, వారికి అండగా నిలవాలని, పలు రకాల అవసరాలతో ఇంటి నుంచి బయటకు వచ్చే స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదన్నారు. స్త్రీలను గౌరవించడం తమ వ్యక్తిత్వంలో భాగం కావాలని, ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, గజ్వేల్ సిద్దిపేట హుస్నాబాద్ షీ టీమ్ బృందాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాసర టెంపుల్ లో లడ్డు పులిహొర విక్రయాల్లో గోల్మాల్

అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

నిర్మల్ జిల్లా : బాసర సరస్వతి ఆలయంలో లడ్డు పులిహొర విక్రయాల్లో గోల్మాల్ జరిగింది పులిహొర బండిలో 690 విక్రయ టిక్కెట్లు ఉండగా రిజిస్టర్ బుక్ లో మాత్రం 350 ఉన్నట్లు విజయరామ రావు గుర్తించారు పరిశీలించగా పులిహోర లడ్డు ప్రసాద విద్యుత్ టికెట్లు ఇవ్వలేదు దీంతో పెద్ద పులిహొర ఇన్చార్జ్ అధికారులపై విజయ రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు





# యువతి అదృశ్యం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని నాలుగవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొంక స్నేహలత (21) అనే యువతి గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంట్లో కుటుంబ సభ్యులతో ఉందని, శుక్రవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఆమె తల్లిదండ్రులు నిద్రలోనుండి లేచి చూడగా, ఆమె ఇంట్లో కనబడుటలేదు. చుట్టుపక్కల అందరు వెతికి ఆమె జాడ తెలియకపోయేసరికి తప్పిపోయిందని తండ్రి సుదర్శన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నాల్గవ టౌన్ ఎస్.హెచ్.ఓ తెలిపారు. అమ్మాయి వివరాలు తెలిసినవారు కింది నెంబర్లకు సంప్రదించాలని ఎస్.హెచ్.ఓ 4వ టౌన్ పీఎస్ 8712659840, 8712659719 కోరారు.

## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన ఎంపీ ధర్మపురి అరవింద్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను శుక్రవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. రెండవసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిర్మల సీతారామన్, రెండవసారి భారీ మెజారిటీతో ఎంపీగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ కు అభినందనలు తెలిపారు.

# పైరవి కారుల మాటలు నమ్మొద్దు.

**-జులై మాసం తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం.**

**-కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇప్పిస్తామని చెబుతూ డబ్బులు వసూలు చేసే పైరవీ కారులను నమ్మకూడదని.నేను కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతోందని ఎక్కడ ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 36 మందికి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, చెక్కులు మంజూరయ్యాయని, పెండింగ్ లో ఉన్న మరో 105 చెక్కులను త్వరలోనే అందిస్తామని ఎంఎల్ఏ పేర్కొన్నారు.లిబి
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఉండాలని ఆయన అధికారులకు సూచించారుకార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి. వైస్ ఎంపీపీ భారతి, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీడీవో సద్గుణ, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ కళాశాలల్లో ఆకస్మిక తనిఖీలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్మూర్ లోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్యా అధికారి టి రవికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ పై, అకాడమిక్ క్యాలెండర్ నిర్వహణ, గత మార్చి, సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పై పూర్తి స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ప్రతి కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సమన్వయము సహకారంతో సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు బోధనేతర సిబ్బంది అడ్మిషన్ల పై అధిక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ప్రచారం నిర్వహిస్తూ 10వ తరగతి పాస్ అయిన ప్రతి విద్యార్థిని కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రతి అధ్యాపకుడు తన వంతు కృషి చేయాలని సమర్థవంతంగా పనిచేయించడానికి ప్రిన్సిపాల్ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో ప్రతిరోజు అన్ని సబ్జెక్టులలో తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏవైనా సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా లోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమర్థులైన అధ్యాపకులు, లాబరేటరీలు, లైబ్రరీలు, ఉచిత పుస్తకాల పంపిణీ, మంచినీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని ప్రభుత్వ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంతో పాటు ఒకేషనల్ లో పలు గ్రూపులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఉర్దూ మీడియం ఉన్న కళాశాలల్లో మైనారిటీ విద్యార్థులు కూడా ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసించడానికి అడ్మిషన్ పొందవచ్చని తెలియజేశారు. ఆయా కళాశాలలో ప్రిన్సిపాల్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను తీసివేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పాఠశాలల్లో ఉపయోగంలో లేని వస్తువులను వారం రోజుల్లో తీసివేయలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులను ఆదేశించారు.సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వేపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ రాజ్ ఇఇలతో జూమ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల్లో పేరుకుపోయిన పాత ఫర్నిచర్, పాడయిన వస్తువులు, పేరుకుపోయిన పుస్తకాలు, కాగితాలను వారం రోజుల్లో తొలగించి పాటశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రహారి గోడలు లేని పాఠశాలలకు ఇనుప కంచేతో ప్రహారీ ఏర్పాటుకు అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టే పనుల్లో ఎలాంటి నాణ్యతలోపం ఉండకూడదని తెలిపారు. విద్యుత్ పనుల్లో భాగంగా తరగతులకు అనుగుణంగా ట్యూబ్ లైట్లు అమర్చాలని అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత కంపెనీలకు సంబంధించిన ఫ్యానులను మాత్రమే అమర్చాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యత పనులను తనిఖీ చేసేందుకు పరిశీలన అధికారులను, ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో చేపట్టక ముందు, పనులు చేసిన తర్వాత ఫోటోలు తీసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కోడంగల్ మండలం గుండ్లకుంట పాఠశాలలో టాయిలెట్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, . మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, మండల ప్రత్యేక అధికారులు రామ్ రెడ్డి, దీపా రెడ్డి, సత్తార్ , మల్లేశం, వినయ్ కుమార్, గోపాల్, వీర భద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజీస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



అక్షర విజేత కొండపాక
మండల కేంద్రమైన కొండపాక గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొమ్ము బాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొండపాక గ్రామ హనుమాన్ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు ఆర్థిక సంస్కరణలు కిలకం




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు ఆర్థిక సమస్కణలు దేశానికి కీలకమని నగర మేయర్ దండూ నీతూ కిరణ్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని బోర్గం(పీ) చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నీవాళ్ళు అర్పించారు.

## ఎంపీ అరవింద్ ను అభినందించిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి




అక్షర విజేత, మోర్తాడ్ : నిజామాబాద్ ఎంపీ గా రెండవసారి బాధ్యతలు చెపట్టినందుకు గాను ధర్మపురి అరవింద్ ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, యువజన నాయకులు సంగం అనిల్ ఢిల్లీలో పార్లమెంట్ భవనంలో ధర్మపురి అరవింద్ ను కలసి పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు. కేంద్రం బిజెపి ప్రభుత్వ సహకారంతో ఇచ్చిన హామీలతో పాటు, కేంద్రం చేపట్టిన ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతంతో పాటు, ముచ్చటగా మూడవసారి హ్యాట్రిక్ ఎంపీగా గెలిచి మంత్రి పదవి చేపట్టాలని వారు తమ ఆకాంక్షను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువు బిజెపి నాయకులు సైతం పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని బహుప్రజ్ఞ శీలి



అక్షర విజేత, మోర్తాడ్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి కన్వీనర్ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు బహు ప్రజ్ఞ శీలి అని మోర్తాడ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనియాడారు. శుక్రవారం గాంధీ భవన్ కు తరలివెళ్లి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినట్లు తెలిపారు. దేశప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సంస్కరణలు అమలు చేసిన ఏకైక ప్రధాని పీవీ నరసింహారావుకే ఘనత దక్కుతుందని చాంద్ పాషా అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేపట్టిన సంస్కరణలు ప్రజల్లో ఎన్నో మార్పులు తీసుకొచ్చి, ప్రజల గుండెల్లో నిలిచిన నేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని ఆయన కొనియాడారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శనివారం జూన్ 29,2024
హైదరాబాద్

## మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం.

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి

వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించగా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ కృష్ణ కిషోర్ వివరాలు తెలిపారు. 2016 నుండి జిల్లాలో (3) గంజాయి సాగు చేస్తున్న వారిపై కేసులు ఉన్నాయని, వాడిన వారు 17 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.స్పందించిన జిల్లా కలెక్టర్ గంజాయి సాగు పై వ్యవసాయ విస్తీర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఒ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీ లు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో ను, గురుకుల, కే.జి.బి.వి ల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్తాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ కృష్ణ కిషోర్, అబ్కారీ శాఖ సుపటిండెంట్ ప్రభు వినయ్, రవాణా శాఖ అధికారి మానస, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు డిఐఈఓ రవికుమార్ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని ఎక్కడ లేనివిధంగా మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అధ్యాపకుల బృందం బోధించడం వల్ల అత్యుత్తమ ఫలితాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దర్శించుకున్న ఎస్పీలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని శుక్రవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,ఆంధ్ర ప్రదేశ్ ఇంటలిజెన్స్ ఎస్పి కొలోనిల్ అర్జున్ దర్శించుకున్నారు ఆలయ అధికారులు అర్చకులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఆలయ ఈఓ చంద్రశేఖర్,డీఎస్పీ రఘు చందర్,సీఐ నీలం రవి,ఎస్సై కుమారస్వామి,ఏఈఓ అంజయ్య, సూపర్డెంట్ శర్మ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి,స్థానాచార్యులు కపిందర్ శర్మ,వేద పండితులు అర్చకులు అధికారులు,ఎఎస్సై శ్రీనివాస్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ వారిచే క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ప్రారంభం




అక్షర విజేత రామకృష్ణాపూర్

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ లోని ఏరియా హాస్పిటల్ నందు మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే సంయుక్తంగా నిర్వహిస్తున్న బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ ను జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగుల భార్యకు తల్లిదండ్రులకు ఎవరికైనా కూడా ఈ యొక్క ప్రయోజనాలను సింగరేణి సంస్థ కల్పిస్తుందని , ఇది ఒక చక్కటి అవకాశం అని,ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ బ్రెస్ట్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడానికి బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ వారు స్క్రీనింగ్ కి సంబంధించిన అదునాతనమైనటువంటి, అన్ని రకాల హంగులతో ఉన్నటువంటి ఏసి బస్సు నిష్ణాతులైనటువంటి డాక్టర్లు, వైద్య సిబ్బంది వారి టెక్నీషియన్ లు ఏరియా హాస్పిటల్ కి రావడం జరిగిందని సుమారు 90 నుంచి 100 మందికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.

బయట ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తే కనీసం 10,000 రూపాయల ఖర్చు వస్తుందని, కానీ సింగరేణి సంస్థ ఉద్యోగుల యొక్క సంక్షేమం ను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యాని కి సి అండ్ ఎండి బలరాం కి, డైరెక్టర్లకు, ఇండో అమెరికన్ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి, కృతజ్ఞతలు తెలియజేశారు.

క్యాన్సర్ యొక్క లక్షణాలను ముందుగా గుర్తించడం వలన దానికి సంబంధించిన వైద్యాన్ని పొందడానికి వ్యాధిని నివారించడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని. ఇలాంటి లక్షణాలు ఉంటే డాక్టర్లకు తెలియజేస్తే దానికి సంబంధించిన వైద్యాన్ని పొందడానికి సులువు అవుతుందని అలాగే క్యాన్సర్ వ్యాధి రాకుండా కూడా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మంచి ఆహారపు అలవాట్లను పాటించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఓరల్ కాంట్రాసెప్టివ్స్ ఎక్కువగా వాడడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నందున వాటిని వీలైనంతవరకు తగ్గించుకొని ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించడానికి అందరూ పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ సెంట్రల్ సెక్రటరీ శ్రీ అక్బర్ అలీ, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ ఏ సి ఎం ఓ డాక్టర్ ఉష రాణి, బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ డాక్టర్స్ బృందం, ఏరియా హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న సన్నిధిలో జేష్ట మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని దేవస్థానంలో జేష్ఠ మాసం సందర్భంగా శుక్రవారం వేద పండితులు అర్చకులు ఆలయ ఆగమన శాస్త్ర ప్రకారం శాస్త్రక్తంగా వరుణ దేవుడు అనుగ్రహం కోసం నిర్వహించే




జేష్ఠభిషేకం విశ్వక్సేఆరాధన,పుణ్యా వచనం సుగంధ ద్రవ్యాలతో అష్టోత్తర శత(108) కలశాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలుగు క్యాలెండర్ ప్రకారం చైత్రం,వైశాఖం తర్వాత మూడో నెలలో వచ్చేదే జ్యేష్ఠ మాసం,హిందూ పురాణాల ప్రకారం,జ్యేష్ఠ మాసంలో హనుమాన్ జీ శ్రీరాముడిని కలిశాడు.ఆంజనేయుడికి చేసే పూజలకు విశేష ప్రాముఖ్యత లభిస్తుందని విశ్వాసం.

ఆలయ ఈ ఓ చంద్రశేఖర్ ఏఈఓ అంజయ్య, సూపర్డెంట్ శర్మ ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి స్వామి,స్థానాచార్యులు కపిందర్ శర్మ,వేద పండితులు అర్చకులు అధికారులు,ఎఎస్సై శ్రీనివాస్ భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రి పదవి ఇవ్వాలి,

## -మరికల్ మండల ముదిరాజ్ నాయకులు పొలమోని రామకృష్ణ,



అక్షర విజేత:మరికల్/ ధన్వాడ:

మరికల్: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి మంత్రి ఇవ్వాలని మరికల్ మండల కేంద్రంలో స్థానిక గజలమ్మ దేవాలయం దగ్గర ముదిరాజ్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదుపరి నాయకులు పొలమోని రామకృష్ణ,జంగిడి ఆంజనేయులు,మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని, 50 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మండల నాయకులు రాజు, రమేష్, కాటేకొండ రాజు, బొంత మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ సంత బజార్ వేలంపాట....

### -మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి.





అక్షర విజేత:మరికల్/ ధన్వాడ:

నారాయణపేట జిల్లా మరికల్ గ్రామపంచాయతీ సంత బజార్ వేలం పాట కార్యక్రమం శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీడీవో పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీ సంత బజార్ వేలం పాట రూ, నాలుగు లక్షల 30 వేల రూపాయలకు మరికల్ గ్రామానికి చెందిన కొండేటి తిరుమలయ్య దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో బెల్లగుంది వీరన్న, చెన్నయ్య, కొండేటి ఎల్లప్పలు హాజరు కావడం జరిగింది. గ్రామ కార్యదర్శి వేలంపాట లో పాల్గొన్న వారికి గ్రామపంచాయతీ నిబంధనలను పాటించాలని సూచనలు చదివి వినిపించారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేలం పాటను రద్దు చేసే అవకాశాలుంటాయన్నారు. వేలం పాట పాడిన వారు చెక్కులు అందజేయాలన్నారు. ఈ సంత బజార్ 9 నెలల పాటుగా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ నరేందర్, మరికల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, హరీష్ కుమార్,గొల్ల ఆంజనేయులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శనివారం జూన్ 29,2024
హైదరాబాద్

SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## ధర్మన్న కుంట చెరువులో మట్టి తొలగించాలి...

### సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్



అక్షర విజేత:మరికల్/ ధన్వాడ
నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ధర్మానకుంట చెరువులో కొందరు రాజకీయ నాయకులు చెరువును మొరం మట్టితో పూసి వేయడం జరిగిందన్నారు .అట్టి మట్టి మొరంను వారం రోజుల్లోపు తొలగించ లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపడతామని సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ హెచ్చరించారు. గతంలో అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు కొందరు ధర్మన్న కుట్టచెరువును కబ్జాల గురి చేయడం జరిగిందన్నారు. లోగుట్టుగా వెంచర్లేసేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటి నిల్వ కోసం మనం మట్టిని తొలగించాలన్నారు. ధర్మన్న కుంట చెరువులో మొరం మట్టిని తొలగించాలని పలుసార్లు వేట జిల్లా ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదన్నారు. ఇట్టి విషయంలో పలుసార్లు మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇట్టి విషయంలో మనం వేసిన వారిపై నోటీసులు జారీ చేసి వారం రోజుల్లోపు మొరం మట్టిని తొలగించకపోతే రైతుల ఆధ్వర్యంలో ఆమరణ వ్యవహార దీక్ష కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఆంజనేయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం...

**గత కొన్ని నెలల నుండి పెండింగ్ లో ఉన్న పాల బిల్లులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్న పాడి రైతులు..**

**పాడి రైతులకు మద్దతు పలికిన బిజేపి,బి ఆర్ ఎస్ నాయకులు..**






అక్షర విజేత జడ్చర్ల..
శుక్రవారం రోజు జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలోని బోయిన్ పల్లీ గ్రామంలో పాడి రైతులు పాల బిల్లులు రాకపోవడం తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి కల్వకుర్తి జడ్చర్ల నేషనల్ హైవే పై ప్రభుత్వానికి తెలిసే విధంగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ విషయము పై బిజేపి,బి ఆర్ ఎస్ నాయకులు రైతులకు మద్దతు తెలుపుతూ,రాష్ట్ర ప్రభుత్వము పాడి రైతుల పట్ల నిర్లక్ష్యపు వైఖరిని ఖండిస్తూ రైతుల పెండింగ్ పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని అదే విధంగా రైతులు ఎదుర్కుంటున్న సమస్యల%శీ%న్నిటిని సత్వరమే పరిక్షరించకపోతే రాబోయే రోజుల్లో రైతుల పక్షాన నిలబడి పెద్దా ఎత్తున రైతు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బాగంగా,పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ బిల్లులు వెంటనే చెల్లించాలని చెల్లించని యెడల రైతుల అందరము కలిసి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే లీటరుకు నాలుగు రూపాయలను ఇస్తామన్న బోనస్ మరియు పశు వుల దానలను కాల్షియం బాటిల్లను ఇంతకుముందు సప్లై చేసే విధంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వాయిస్ ఎం.పీ .పీ .తిరుపతమ్మ రవీందర్ గౌడ్ ,బోయిన్ పల్లీ గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజురు శ్రీనివాస్ రెడ్డి కంచన పెల్లి మాజీ ఉపసర్పంచ్ శేఖర్ కొత్తపల్లి నరేష్,హరికృష్ణ రెడ్డి,వెంకటేష్ రెడ్డి,సత్యం,నరసింహ, వడ్డే శ్రీను, దోనూరు ఎడ్ల నరసింహ, దోనూర్ గణేష్,దుబ్బ బంగారు,దుబ్బ రాము, మల్లాపూర్ అమర్నాథ్ రెడ్డి, రామచెంద్రి,నరేష్ నాయక్బిజేపి మిడ్జిల్ మండల గిరిజన అధ్యక్షుడు, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తుంది -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ :
బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లీ మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల పైన చిత్తశుద్ధితో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 నెలలు ఎన్నికల కోడ్ వల్ల కార్యక్రమాలు ఆలస్యం అయ్యాయని,కానీ అందులో ఎన్నికల కోడ్ కంటే ముందే ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల్లోనే 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటిలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని, అందులో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం ,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం లాంటి నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు ఈ విషయాన్ని బిజెపి బిఆర్ఎస్ నాయకులు గమనించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా వరంగల్ డిక్లరేషన్ లో తెలిపిన విధంగా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని కూడా ఆగస్టు 15వ తేదీ వరకు అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలపడం జరిగిందని, అందులో భాగంగానే జులై 1 నుండి ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేయడానికి పూర్తి ప్రాణాలిక అధికార యంత్రాంగం తయారు చేస్తుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు . కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేయలేదని బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ సింహాలుగా అరుస్తున్నారని ,10 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం చూస్తుంటే బిజెపి బిఆర్ఎస్ నాయకులను గ్రామ సింహాలతో పోల్చడం సరైనదేనని ఆయన అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద కుటుంబాలకు 15 లక్షల రూపాయలు ఇస్తామని ,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాన ఎజెండాగా హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత కనీసం వాటి అమలుకు ప్రాణాలిక కూడా చేయలేదని, అదేవిధంగా రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ,ఇంటికొక ఉద్యోగమని చెప్పి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని దీనిని ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల్లో బిఆర్ఎస్ బిజెపి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని బిజెపి ఒకటేనని బయటపడిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే దీక్షకు కూర్చుంటానని మాట్లాడుతున్నాడని కానీ రాకేష్ రెడ్డి ముందు వెళ్లి కేంద్రంలో ఉన్న మోడీతో మాట్లాడాలని దేశ సంపద అందరికీ సంబంధించింది కానీ గుజరాత్ రాష్ట్రానికి సంబంధించింది కాదని తెలంగాణ రాష్ట్రానికి కావలసిన నిధులను ఇవ్వాల్సిందిగా రాకేష్ రెడ్డి మోడీతో మాట్లాడాలని మానాల మోహన్ రెడ్డి సూచించారు.రాకేష్ రెడ్డి తన స్థాయిని మరిచి రేవంత్ రెడ్డి గారి పై విమర్శలు చేస్తున్నాడని వ్యక్తిగత ఎజెండాతో ఆర్మూర్ నియోజకవర్గం లో పనిచేస్తానని ఎన్నికల్లో ఆర్మూర్ ప్రజలకు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన రాకేష్ రెడ్డి ఆరు నెలలు గడుస్తున్న ఎందుకు ఒక్క అభివృద్ధి పని కూడా చేయడం లేదని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి గారు ఆకాశం లాంటివారని రాకేష్ రెడ్డి రేవంత్ రెడ్డి గారిపై విమర్శలు చేస్తే ఆకాశం పై ఉమ్మివేసినట్టు అని అది నీపైనే పడుతుంది కావున మాట్లాడే ముందు ఆచితూచి మాట్లాడాలని రాకేష్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్రంలో రైతు రాజ్యం తీసుకువస్తామని ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా ఎన్.ఎస్.యుఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డీ శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొనగిరి భాస్కర్, టౌన్ అధ్యక్షులు నిమ్మ రాజేంద్ర ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ పాషా, మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ సినోళ్ళ రెడ్డి, ప్రదీప్, వేములవాడ జగదీష్, రంజిత్, శైలెందర్, రవి, రాజు, ప్రతాప్, సుంకరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రి సీతక్క



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
సిర్పూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకై ఈనెల 30న మంత్రి సీతక్కరానున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదివారంఉదయం 9గంటలకు కాగజ్ నగర్ పట్టణంలో 2 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రారంభోత్సవం, మార్కెట్ కమిటీ వద్ద మిషన్ భగీరథ అర్బన్ పథకానికి ప్రారంభోత్సవం. కాగజ్ నగర్ మండలం రాంనగర్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు.

## పొంచి ఉన్న ప్రమాదం-స్పందించని అధికారులు



అక్షర విజేత, :మరికల్/ ధన్వాడ బీ
నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ దగ్గర మరికల్ – నారాయణపేట ప్రధాన రహదారిపై కల్వర్టు ఇరుకుగా ఉండడంతో ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు తెలుపుతున్నారు. రాత్రి సమయంలో కల్వర్టు కనిపించకపోవడంతో అక్కడ ప్రమాదాలు సైతం జరుగుతు న్నాయి. స్థానిక యువకులు స్పందించి కల్వర్టు గోడ లేకపోవడంతో రాళ్లను ఏర్పరిచారు. ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్వర్టును పెద్దగా చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## డీఈఓ ఎదుట ఏబీవీపీ ఆందోళన



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఏబీవీపీ ఆద్వార్యంలో డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ ఎగ్జిక్యూటివ్ నెంబర్, విభాగ్ కన్వీనర్ బచ్చనబోయిన శివకుమార్, కైరి శశి మాట్లాడుతూ రాష్ట్రంలో గల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడి పెరిగిపోయిందని జీవో నెంబర్ వన్ ప్రకారం పాఠశాలలో పుస్తకాలు గానీ స్కూల్ డ్రెస్సులు గాని అమ్మరాదని ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ, విద్యాధికారులు నిద్రమత్తులో ఉండి పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దామ సునీల్, సాయికుమార్ అమృత చారి, ప్రవీణ్ నాగరాజ్, సమీర్, హరినాథ్ రెడ్డి హరికృష్ణ విష్ణువర్ధన్ దుర్గ దాస్, ఓంకార్, సిర్ప నితిన్, కార్తిక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఇంక అందని ...బుక్స్బిడ్రెస్స్ లు

### డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి




అక్షర విజేత గజ్వేల్ :
గజ్వేల్ లోని ఎడ్యుకేషన్ హబ్ లో బుక్స్, డ్రెస్ లు పూర్తి స్థాయిలో ఇంకా అందలేదని త్వరితగతిన విద్యార్థులకు బుక్స్, డ్రెస్ లు పంఫిణి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ అధ్వర్యంలో విద్యా హక్కుల ఉద్యమంలో బాగంగా శుక్రవారం నాడు ఎడ్యుకేషన్ హబ్ కి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి బృందం దృష్టికి విద్యార్థులు తిసుకొచ్చరన్నారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ప్రపంచశ్రేణి ప్రమాణాలతో ఇరవై ఎకరాలలో బాలికల కోసం విద్యాహబ్ కిలోమీటర్ దూరంలో నలపై ఎకరాలలో బాలుర కోసం ఎర్పాటు చేసిన విద్యాహబ్ లో ఆరవ తరగతి నుండి పీజీ వరకు ఒకే దగ్గర విద్యా అందాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం నిర్మించిన ఎడ్యుకేషన్ హబ్ లో ఈ ఆర్థిక సంవత్సరం లో బుక్స్, డ్రెస్ లు పూర్తి స్థాయిలో ఇంతవరకు అందలేదన్నారు.ఒక వైపు ప్రైవేటు కు దిటుగా విద్యానందిస్తామని చెబుతూనే మరొపక్క వసతులు కల్పించడం లేదన్నారు. బాల, బాలిక విద్యా సముదాయాల్లో 140 కోట్ల తో నిర్మించిన ఆడిటోరియం లు శితిలవస్థకు వచ్చిన పట్టించుకునే నాదుడేలేదన్నారు.మరుగుదొడ్లు, కిటికిలు ద్వంసమై కొట్లాది రూపాయలు వృదాగా పొతున్నయన్నారు. ఈ ఆడిటోరియాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తే బాల, బాలికలకు సెమినార్ లకు, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతగానొఉపయోగపడుతదన్నారు. హస్టల్ విద్యార్థులకు మద్యాహ్న బోజనం అద్వనంగా ఉండటం వలన తినిలేకపొతున్నరని బృందం దృష్టికి తిసుకొచ్చారు. విద్యార్థులు. వెంటనే ప్రభుత్వం నాణ్యమైన బోజనంతో పాటు, బుక్స్, డ్రెస్ లు ఇచ్చి, ఆడిటోరియం పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చి విద్యార్థుల చదువుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాసన్ పల్లి మైసయ్య, రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవి ని కలిసిన,యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్



అక్షర విజేత:అచ్చంపేట
అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ ఢిల్లీలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి నీ శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించినట్లు కుందా మల్లికార్జున్ తెలియజేశారు.


## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.

## కృష్ణ సాగర్ కి మద్దతుగా మొక్కలు నాటిన అధికారులు



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.
వనపర్తి వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కలు నాటడాన్ని ప్రతీ పౌరుడు తన సామాజిక బాధ్యతగా భావించాలని పర్యావరణ పరిరక్షణకై అలంపూర్ నుంచి హైదరాబాద్ కు పాదయాత్ర చేస్తున్నా కృష్ణ సాగర్ కి మద్దతుగా వనపర్తి జిల్లా అటవీ శాఖ సూపర్డెంట్ ప్రభాకర్ రేంజర్ ఆఫీసర్ మహేందర్ మురళి వారి సిబ్బందితో కలిసి శుక్రవారం మద్దతుగా మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆర్ ఎఫ్ ఓ మహేందర్ మాట్లాడుతూ మానవాళి మనగడ పచ్చదనం పరిఢవిల్లితేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని బాధ్యతగల పౌరులందరూ గ్రహించాలని కోరారు. కృష్ణసాగర్ చేపట్టిన పాదయాత్రకు మద్దతుగా జిల్లా ప్రజలు మొక్కలు నాటి సంఘీభావం తెలపాలని కోరారు అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మరికల్, లో వెలుగని సెంటర్ లైట్లు ???



అక్షర విజేత, మరికల్/ధన్వాడ
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని 167 వ జాతీయ రహదారిపై భారత్ పెట్రోల్ బంక్ సమీపం నుండి కురువగేరి వరకు ఉన్నటువంటి సెంట్రల్ లైట్లు వెలగక ఆ ప్రాంతం మొత్తం అంధకారంలో గా మారింది ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సినా పరిస్థితి నెలకొన్నది వాహనాలు ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నారు కాబట్టి సంబంధిత అధికారులు జాతీయ శాఖ అధికారులు నైట్ వెలగని దగ్గర కొత్త రైలు ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను వెంటనే తొలగించాలని ఆ కాలనీవాసులు కోరుతున్నారు



# నేడే అంజన్న ఆశీస్సుల కోసం పవన్ కళ్యాణ్

## ఆంధ్ర డిప్యూటీ సీఎం హోదాలో అంజన్న సేవలో







అక్షర విజేత మల్యాల కొండగట్టు
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కోరిన కోరికలు తీర్చే శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని ఇలవేల్పుగా అత్యంత ఆరాధ్య దైవంగా వారాహి అమ్మవారి దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం 11 గంటలకు చేరుకొని దర్శించుకోనున్నారు. కొండగట్టు పుణ్యక్షేత్రంలో ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలుప్ స్వామివారి సేవలో సుమారు గంటన్నర పాటు అంజన్న సేవలో గడపనున్నారు శనివారం ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గం ద్వారానే పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్తారని ఆర్కే సాగర్ తెలిపారు.పవన్ అభిమానులు, కార్యాకర్తలు పోలీసులకు అందరు సహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతి సందర్భంలోనూ కొండగట్టు ఆంజనేయస్వామిని పవన్ కళ్యాణ్ ఇలవేల్పుగా అత్యంత ఆరాధ్య దైవంగా భావించి పూజిస్తున్నారు.2023 జనవరి 20 వ తేదీన వారాహి వాహన పూజతో పాటు కొండగట్టు అంజన్నను దర్శించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లి కూటమితో ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి ఏపీ డిప్యూటీఎం సీఎంగా బాధ్యతలు చేపట్టడంతో మరోసారి స్వామి ఆశీస్సుల కోసం దర్శనానికి వస్తున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో ఉన్నప్పుడు కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే విద్యుత్ తీగలు తగిలి కొంతవరకు ప్రాణాపాయం తప్పడంతో తన ప్రాణాలు నిలవడానికి కారణం కొండగట్టు అంజన్న అనే కారణమని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం ఆంజనేయస్వామి దర్శించుకోనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ భద్రత ఏర్పట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొండగట్టులో ఏర్పాటు చేసిన ఔట్ పోస్టు ను సందర్శించి సిసి కెమెరాలు యొక్క పనితీరును పరిశీలించారు.ఎస్పీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సినీ హీరోగా ఉన్న ఫాలోయింగ్ మరియు డిప్యూటీ సీఎం హోదా జనసేన పార్టీ అధినేతగా కావడంతో అభిమానులు రాజకీయ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున భద్రతాపరమైన ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సుమారు 200 నుండి 300 మంది పోలీసులు భద్రత ఏర్పాట్లలో పాల్గొంటారని తెలిపారు.జిల్లా ఎస్పీ డిఎస్పీ రఘు చందర్,సిఐ నీలం రవి మరియు ఎస్సై కుమారస్వామి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఉన్నారు.
ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం హోదాలో మొదటిసారి అంజన్న దర్శనానికి వస్తున్న పవన్ కళ్యాణ్ భద్రత ఏర్పాట్లను పరిశీలించడానికి పవన్ కళ్యాణ్ స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్ ఆంధ్ర ప్రదేశ్ ఇంటలిజెన్స్ ఎస్పి కొలోనిల్ అర్జున్ శుక్రవారం కొండగట్టు చేరుకొని స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.



## .బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత, కొమురవెల్లి:
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల యాదగిరి కుమారుడు శ్రీరాముల విజేందర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స నిర్వహించడం జరిగింది. తర్వాత చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ చికిత్స చేసుకోవడానికి ఆర్థిక ఇబ్బందుల కారణాల వలన వారి కుటుంబ పరిస్థితులను స్థానిక నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, గ్రామ అధ్యక్షుడు మల్లం బాలయ్య ద్వారా తెలుసుకున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం రోజున ప్రభుత్వం తరపున 80 వేల రూపాయల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు కర్రొల్ల రాజు, శ్రీరాముల యాదగిరి పాల్గొన్నారు.

## ప్రైవేట్ పారశాలలో అధిక ధరలకు పార్య పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ తహశీల్దార్ కు వినతి పత్రం



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
ఇవ్వడం జరిగింది బాన్సువాడ డివిజన్ పరిదిలో గల పలు పారశాల లో అధిక ధరలకు పార్య పుస్తకాలు, యూనిఫాం లను విక్రయిస్తు డబ్బులు దండుకుంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులకి ప్రైవేట్ చదువులపై కర్చులు అధిక బారంగ మారాయి ఇప్పటికీ అయిన పై అధికారులు పారశాలల పై తనిఖీలు నిర్వహించి తగు చర్యలు తిస్కోవాలని బీసీ విద్యార్థి సంఘం తరుపున తహశీల్దార్ గారికి కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో %దీజ% విద్యార్థి సంఘం మండల అధ్యక్షడు రాఘవా , నాయకులు కృష్ణ , చరణ్, పాండు,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## చివరి సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలను సన్మానించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!! ఎంపీపీ కల్లూరి హరికృష్ణ!!




అక్షర విజేత, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలో శుక్రవారం సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించిన ఎంపీపీ కల్లూరి హరికృష్ణ. ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఈ సమావేశంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. పాలకవర్గం చివరి సమావేశం కావడంతో ఎంపీటీసీలు ,ఎంపీపీ ని ఘనంగా శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసచారి, ఎంపిడిఓ నాగేశ్వర్ గుప్తా,జిల్లా జడ్పీ కోఆప్షన్ మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మండల కో ఆప్షన్ లాయక్, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని ఎంపీటీసీలు, ఎంపిడిఓ నాగేశ్వర్ గుప్తా,జిల్లా జడ్పీ కోఆప్షన్ మన్సూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మండల కో ఆప్షన్ లాయక్, మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండలంలోని ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న చికెన్ వ్యాపారాలు

**అడ్డా గోలుగా చికెన్ దందా**

**జోరుగా కొనసాగుతున్న చనిపోయిన కోళ్ల కాలేబారాలతో దందా**



జిన్నారం – అక్షర విజేత

జిన్నారం మండల కేంద్రంలో చనిపోయినా కోళ్లు కోసి అమ్ము తున్న చికెన్ వ్యాపారులు. అమాయక ప్రజల ప్రాణాల తో ఆడుకుంటున్న వ్యాపారాలు .ప్రజల ప్రాణాలు పోతున్న ఇటుపక్క కూడా చూడని సంబంధిత అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే చికెన్ సెంటర్ పై అధికారులు కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ పెట్టాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.


# మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశం పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే



అక్షరవిజేత, దేవరకొండ

డిండి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ నేనావత్ బాలునాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి,ప్రజా సమస్యలను తెలుసుకొని,వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దవాగులో కొట్టుకుపోతూ సురక్షితంగా ఒడ్డుకు చేరిన పశువులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం అందవెల్లి సమీపంలోని పెద్దవాగులో శుక్రవారం మధ్యాహ్నం పశువులు దాటే క్రమంలో వాగు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పశువులు వాగులో కొట్టుకుపోతూ కనిపించాయి. దాదాపుగా యాభైకి పైగా పశువులు వాగులో కొట్టుకుపోయాయి.అదృష్టవశాత్తు మళ్ళీ పెద్దవాగు బ్రిడ్జి పిల్లర్ల వద్ద పశువులు సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి తీసుకున్నారు.



# సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు.

**సింగరేణికి నేరుగా బొగ్గు గనులు కేటాయించాలి.**

**కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ. కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించింది. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. సహజంగానే సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నది. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రవేటు సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రము నుండి బొగ్గు గణేష్ కంపెనీ, బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీన బడి దానిమీద ఆధారపడినటువంటి ప్రజలు బుగ్గని కార్మికులు అన్యాయాన్ని గురయ్యే అవకాశం ఏర్పడింది. సింగరేణి ద్వారానే ఎరువుల కర్మాగారం సిమెంటు కర్మాగారం వచ్చి నిరుద్యోగ సమస్య కొంత పరిష్కారానికి దారి ఏర్పడుతది. ప్రైవేటు వాళ్లకి ఇవ్వడం వలన బొగ్గు రంగ మొత్తం నిర్వీర్యం అయిపోయే ప్రమాదం ఉంది. అలాంటి సిరుల తల్లిని సింగరేణి కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి,లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, ఆర్ ఎన్ రమేష్, బాల్య నాయక్, పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, నాయకులు నిక్సన్, సాయి లీల, ఉమా, రేణుక,కవిత, వెంకటయ్య, నందిమల్ల రాములు, సూర్యవంశం రాముడు, మదన్, రమేష్,బాలస్వామి, జమ్ములయ్య, వెంకట్ రాములు, పెద్ద కాజాలి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటాను కేటాయించాలి

**- సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఎస్ సి సి డబ్ల్యూ యు -ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం ముందు ధర్నా,**




అక్షర విజేత రామకృష్ణాపూర్

సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్. ఎస్ సి సి డబ్ల్యూ యు –ఐ ఎఫ్ టి యు. ఆధ్వర్యంలో మందమర్రి డివిజన్ లో నీ రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం ముందు ధర్నాకు పాల్పడ్డారు.ధర్నాను ఉద్దేశించి డి. బ్రహ్మానందం. ఎస్ సి సి డబ్ల్యూ యు– ఐ ఎఫ్ టి యు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం కోల్ ఇండియా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు కాంట్రాక్ట్ కార్మికులను ప్రత్యేకంగా కలిసినప్పుడు మీడియా ముందు ఈ కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. ఈ విషయాలపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో కోల్డ్ బెల్ట్ ఎమ్మెల్యేలకు, మంత్రులకు డిప్యూటీ సీ.ఎం. బట్టి విక్రమార్క కి వినతి పత్రాలు ఇవ్వడమైంది. ఇదేవిధంగా సింగరేణి సంస్థకు వేలకోట్ల లాభాలు వచ్చినప్పటికీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా కేటాయించకపోవడం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకోవడమే అనేక సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా 10% వాటాను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం. అని అన్నారు.అనంతరం డి వై ఎస్ ఈ (సివిల్) కార్యాలయంలో సివిల్ సూపర్వైజర్ సమ్రాన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో నడిగుట్ట శంకర్, ముత్యాల వెంకటేష్, గజ్జి మల్లేష్, రామిడి రాజన్న, రంజిత్, సంతోష్, ప్రభాకర్, జక్కుల శ్రీనివాస్, అప్పారావు, నాగరాజ్, నర్సక్క, రాణి, సుజాత, లక్ష్మి, ఉమా, తదితరులు పాల్గొన్నారు.

# విలువ సినిమా షూటింగ్ ప్రారంభించిన మాజీ చైర్మన్



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలోని త్రినేత్రాశివలయంలోశుక్రవారం కొత్త సినిమా “విలువ” షూటింగ్ ను కాగజ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతు. సమాజానికి ఉపయోగపడే సినిమా షూటింగ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సినీమా నిర్మత ఆర్ఎస్ నాగార్జున, కథ, దర్శకుడు లింగంపల్లి రితేష్, నటులు ఈర్ల సునీల్, వరుణ్, అరుణ్, కార్తిక్, గణేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కొండేటి వెంకటయ్య కు దక్కిన తై బజార్ వేలం పాట...





అక్షర విజేత బీమరికల్ /ధన్వాడ

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో గ్రామ తై బజార్ వేలంపాట మరికల్ గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ ప్రజల సమక్షంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగిందని కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సంత బజార్ వేలం పాట పాడే వ్యక్తులు కొండేటి తిరుమలయ్య, బెలగుంది వీరన్న, కొండేటి ఎల్లప్ప, మ్యాదరి చెన్నయ్య, కొండేటి తిరుమలప్ప వేలం పాటలో పాల్గొన్నారని కొండేటి తిరుమలయ్య 430000 కు తై బజార్ దక్కించుకున్నారని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పావని, అధికారులు, గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.,

# పిట్లంలో ఉచిత కంటి వైద్య శిబిరం




అక్షర విజేత పిట్లం.

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ సి లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ భాస్కర్ రెడ్డి ఒక్క 120 మందికి పరీక్షలు నిర్వహించగా 12 మందికి కంటి ఆపరేషన్ కొరకు బోధన్ పంపించారు. మరియు 25 మందికి కంటి చూపు లోపం ఉన్నవారికి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లెన్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్వీ కిషన్ సభ్యులు సంతోష్ మరియు పేషంట్ లు తదితరులు పాల్గొన్నారు.






# కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

అక్షర విజేత కొండపాక

ఇష్టంతో పాటు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఫారుక్ హుస్సేన్ అన్నారు. కొండపాక శివారులోని ఆనంద నిలయంలో గల బాలసదన్ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ బాలలకు విద్యను అందించడం గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు.

# కాలే యాదయ్యను కాంగ్రెస్ లోకి చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునరాలోచించాలి

## ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోబోతున్న నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పునరాలోచించాలని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం కొండల్ యాదవ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోబోతున్నట్లు కొండల్ యాదవ్ పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదయ్య ను పార్టీలోకి చేర్చుకోవడం పై పునరాలోచించుకోవాలని, గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో రకాలుగా హింసించిన కాలే యాదయ్యని పార్టీలోకి చేర్చు కోవడం పునరాలోచించుకోవాలని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలను అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.

అధిష్టానం పునరాలోచించుకొని కాలే యాదయ్యను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల ను ఎన్నో విధాలుగా హింసించిన కాలే యాదయ్యను కాంగ్రెస్ లోకి ఆహ్వానించడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబరచాలి






అక్షర విజేత పటాన్చెరు

రామచంద్రపురం పట్టణంలోని స్థానిక సెంట్ ఆర్నాల్డ్ హై స్కూల్ నందు ఏర్పాటుచేసిన ఇన్వెస్ట్ ఇయర్ శిరోమణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి డి ఎల్ కంపెనీ విధులు నిర్వహిస్తున్న డిప్లమా ఇంజనీర్ కే శాలిని ముఖ్యఅతిథిగా హాజరై విద్యానిధి విద్యార్థులు ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకలను పాఠశాలలో పూర్వ విద్యార్థిని విద్యార్థుల కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని అన్ని రంగాల్లో తమ ప్రావీణ్యం సంపాదించాలని విద్యార్థులు ఇంజనీర్లు డాక్టర్లు చదవడం ఎంతో ముఖ్యము అదేవిధంగా అన్ని రంగాల్లో మీ ప్రావీణ్యాన్ని సంపాదించు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ ఫౌస్ట్ ఇన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శైలజ, పి ఈ టి రాజపాల్, ఎన్సిసి శ్రీ సామిల్ తోపాటు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హుల పెన్షన్లు తొలగిస్తే ధర్నాకు దిగుతాము.....

## లగుడు శ్రీనివాస్ ఎంపీపీ కోటనందూరు.



అక్షర విజేత. కోటనందూరు.

అనర్హత పేరుతో అర్హులైన పేదవారి పెన్షన్లను తొలగిస్తే సహించేది లేదని కోటనందూరు ఎంపీపీ లగుడు శ్రీనివాస్ అన్నారు. కోటనందూరు మండలం, కే కొట్టాం సచివాలయ పరిధిలో కే కొట్టాం, ఎల్ డి పేట గ్రామాల కు చెందిన 111 పెన్షన్లు తొలగించాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా కోటనందూరు ఎంపీడీవో మాధవి లత ఈరోజు పెన్షన్ దారులను, వారి యొక్క అర్హత పత్రాలను పరిశీలించి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో అర్హతలు చూసే అందరికీ పెన్షన్లు ఇచ్చారని, వైసీపీ సానుభూతిపరులనే నెపంతో అనర్హత సాకు చూపించి పెన్షన్లు తొలగించాలని చూస్తున్నారన్నారు. మానసిక వికలాంగుల పెన్షన్లు తొలగించమనడం దౌర్భాగ్యం అని, వైసిపి హయంలో పార్టీలకతీతంగా పెన్షన్లు ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నెల రోజులు కాకుండానే పెన్షన్లు తీయడానికి ప్రయత్నిస్తున్నారని, గతంలో 2014 సంవత్సరం నుండి 2019 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం ఇలాగే పెన్షన్లు తొలగించారని, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలు మీద కక్ష సాధింపులకు దిగుతుందన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న పేదవాడికి మంచి చేయాలి కానీ వారిని ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని అన్నారు. అర్హులైన వారి పెన్షన్లు తొలగిస్తే ధర్నాకు దిగుతామని అవసరమైతే తుని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు కూడా ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింతకాయల చిన్నబాబు, కే కొట్టాం సర్పంచ్ దొగ్గా లక్ష్మీబాబులు, ఎల్డీపేట సర్పంచ్ పెనుముచ్చు నగేష్, మాజీ సర్పంచులు దొగ్గా దార మల్లేశ్వరరావు, వడ్లమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావుకు ఘననివాళి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ు



అక్షరవిజేత,ఖమ్మం టౌన్ :

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, నగర కార్పొరేషన్ మేయర్ పునుకొళ్ళు నీరజ లు దివంగత నేత భారతదేశ మాజి ప్రధాని స్వర్గీయ పి వి నరసింహరావు జయంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....బహుభాషా కోవిదుడు నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పీవీ నరసింహారావు అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. అనతరం నగర కార్పొరేషన్ మేయర్ పుణుకొల్లు నీరజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డగా ప్రధాన మంత్రి హెూదాలో ఆయాన దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు రబ్బానీ,జిల్లా ఐ ఎన్ టి యూ సీ మైనారిటీ, ఎస్సి సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, ఆళ్ళ అంజిరెడ్డి, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి నాయక్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, జిల్లా నాయకులు శెట్టి రంగారావు, పాషా, నగర కాంగ్రెస్ నాయకులు బీరెడ్డి రమేశ్, గద్దం వెంకటయ్య, రజి, కొలిపొంగు రమేశ్, శ్రీదేవి, ప్రతిభారెడ్డి, సంపటం నరసింహారావు, వాసిమ్ ,తవిడబోయిన రవి,భూక్యా సురేష్ నాయక్, గాదర్ బాబు, నూకారపు వేంకటేశ్వర్లు, మహమ్మెద్, కాసిబోయిన శ్రీను, జయ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చేదిద్దేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే

## జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత.



అక్షర విజేత అలంపూర్

విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయ వృత్తికి మాత్రమే సాధ్యమని పదవీ విరమణ అనేది వ్యక్తి జీవితంలో ప్రధాన అంశమని సమాజంలో వారు చేసిన సేవలకు గుర్తింపు తెచ్చిపెడుతుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేస్తూ మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహించి ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న రాజు సన్మాన కార్యక్రమాన్ని శుక్రవారం ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత, స్థానిక ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంఈఓ రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. జడ్పీ చైర్ పర్సన్ సరిత మాట్లాడుతూ ఉద్యోగ పదవీ విరమణ చేస్తున్న రాజు అనేక పాఠశాలలో పని చేసి ఇటిక్యాల మండల ఎంఈఓ గా నిజాయితీ గల అధికారిగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం చేసిన వారికి ఉద్యోగ విరమణ తప్పదని, ఉద్యోగ పదవి విరమణ అనంతరం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల ఎంపీపీ స్నేహ, జడ్పిటిసి హనుమంత్ రెడ్డి, అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల ఆదేశాలతో కే కొట్టాం సచివాలయం పరిధిలో పెన్షన్లను పరిశీలించిన ఎంపీడీవో.





అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, కె కొట్టాం సచివాలయం పరిధిలో గల కె కొట్టాం,ఎల్.డి.పేట గ్రామాలకు చెందిన సుమారు 111 పెన్షన్లను కోటనందూరు ఎంపీడీవో మాధవి లత పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి ఆదేశాల మేరకు కే కొట్టాం సచివాలయంలో పరిధిలో ఉన్న కే కొట్టాం గ్రామంలో 77 పెన్షన్లు ను, ఎల్ డి పేట గ్రామంలో 34 పెన్షన్లు ను లబ్ధిదారుల దగ్గర నుండి ఒరిజినల్ డాక్యుమెంట్లు పరిశీలించి, లబ్ధిదారులను స్వయంగా చూసి పరిశీలించానని, ఈ నివేదికను రెండు రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలియజేశారు.ఆదేశాల మేరకు కే కొట్టాం సచివాలయంలో పరిధిలో ఉన్న కే కొట్టాం గ్రామంలో 77 పెన్షన్లు ను, ఎల్ డి పేట గ్రామంలో 34 పెన్షన్లు ను లబ్ధిదారుల దగ్గర నుండి ఒరిజినల్ డాక్యుమెంట్లు పరిశీలించి, లబ్ధిదారులను స్వయంగా చూసి పరిశీలించానని, ఈ నివేదికను రెండు రోజుల్లో ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శనివారం జూన్ 29,2024
హైదరాబాద్


## విశాఖ పోలీస్ కమిషనర్ గా శంఖబ్రత బగ్చీ



అక్షర విజేత  విశాఖ బ్యూరో: విశాఖ నూతన పోలీస్ కమిషనర్ గా శంఖబ్రత బగ్చీ నియమితుల య్యారు,1996 బ్యాచ్ కు చెందిన ఈయన అడిసినల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(లా%ఞ%ఆర్డర్) చెస్తున్నారు,ఈయన ను విశాఖ సిపి గా బదిలీ చేశారు, ప్రస్తుతం విశాఖ సిపి గా చేస్తున్న రవిశంకర్ అయ్యనార్(1994 బ్యాచ్ )ను అడిషనల్ డెరైక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సిఐడి కి బదిలీ అయ్యారు.

## పనులను పర్యవేక్షణ



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలోని మిషన్ భగీరథ పనుల ప్రారంభోత్సవానికి ఈనెల 30న కొమురంభీం జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క వస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సంబంధిత కార్యక్రమాల ఏర్పాట్లను సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య పనులను పర్యవేక్షించారు. ఏఈ అనిల్, బీజేపి నాయకులు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రమణారావు ఉన్నారు.

## అనకాపల్లి జిల్లాలో పోలీస్ గ్రీవెన్స్ డే



అక్షర విజేత (అనకాపల్లి) జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ (ఐపీఎస్) జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పోలీస్ సిబ్బంది దినతులను స్వీకరించేందుకు గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో 18 మంది పోలీసు సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయం నందు హాజరయి వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు, ఎస్పీ వారి విన్నపాలను పరిశీలించి సానుకూలంగా స్పందించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## తెదేపా ప్రధాన కార్యాలయంలో పల్లా ను అభినందించిన పీలా



అక్షర విజేత (అనకాపల్లి) రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమింపబడ్డ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శుక్రవారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు ,నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అనకాపల్లి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులతో కలిసి వెల్లి శ్రీనివాస్ కు ఒకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ కంఠంలో ఉన్న ఇండ్లకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దు.ఎమ్మెల్యేకు కోల రవీందర్ ముదిరాజ్ వినతి



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోగల సుమారు ఐదు శివారు గ్రామల గ్రామ కంఠంలో ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజ్ శివారు గ్రామ ప్రజలతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిహెచ్ఎంసి పరిధిలోగల వందలాది గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా పోయాయని, అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోగల సుమారు ఐదు శివారు గ్రామలు కూడా సరియైన అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడ నివసిస్తున్న వారియొక్క మరణించిన తాతలు, తండ్రుల పేరున ఉన్న ఇండ్లు, ఇండ్ల స్థలాలు తమ పేరున రిజిస్ట్రేషన్ కాకపోవడం మూలన ఇప్పటివరకు మరణించినవారిపేరుమీదనే పన్నులు చెల్లిస్తున్నామన్నారు. తాము ఇక్కడి స్థలాలలో నిర్మాణాలు చేపట్టేందుకు జిహెచ్ఎంసి,పురపాలక సంఘాలు మరియు కార్పోరేషన్లు కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని వాపోయారు. అంతేకాకుండా ఇక్కడి రెవెన్యూ అధికారులు  గ్రామ కంఠ ధ్రువీకరణ పత్రాలుగానీ, కుటుంబ సభ్యత్వ ధ్రువీకరణ పత్రాలు కానీ ఇవ్వడం లేదని అన్నారు. ఇక్కడి ఇండ్లు ఇండ్ల స్థలాలకు బ్యాంకువారు రుణాలు ఇవ్వడంలేదని,రిజిస్ట్రేషన్ శాఖ వారు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తాము ఇండ్లు నిర్మించుకునేందుకు అధిక వడ్డీతో ప్రైవేటు అప్పులు తీసుకొని,లేదా ఉన్న నాలుగైదు గుంటల భూమిని అమ్ముకొని ఇండ్లు నిర్మించుకుంటే జిహెచ్ఎంసి వారు 100% ఇంటి పన్ను అధికంగా వేస్తున్నారని వాపోయ్యారు. కాబట్టి ఇక్కడి ఇండ్లు,ఇండ్ల స్థలాలకు రిజిస్ట్రేషన్ విలువ పెంచొద్దని కోరారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి శివారు గ్రామ ప్రజలకు మేలు చేయాలని కోల రవీందర్ ముదిరాజ్ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రావు, బుచ్చిరెడ్డి,, సంబంధిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలకు మహర్దశ

### -మొగుళ్లపల్లి మండలంలో పనులను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరైన నిధుల పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. మొగుళ్లపల్లి గ్రామ శివారు ఆరెపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగే పనులను ఆయన పరిశీలించారు. తాగునీటి వసతి కోసం రూ.1 లక్ష రూపాయలు, టాయిలెట్ ల మరమ్మత్తుల కోసం రూ.35 వేలు, విద్యుత్ పనుల కోసం రూ.50 వేలు, ప్రహరీ గోడ నిర్మాణం మరియు పాఠశాల బిల్డింగ్ మరమ్మత్తుల కోసం రూ.4 లక్షల చొప్పున మంజూరు కాగా పనులు చేపట్టారు. మొత్తానికి అమ్మ ఆదర్శ పాఠశాలల కోసం రూ.5.85 లక్షలు కేటాయించారు. అలాగే జడ్పీహెచ్ఎస్ ఇస్సీపేటలో రూ.9.25 లక్షలతో చేపట్టిన డ్రింకింగ్ వాటర్, టాయిలెట్ పనులు, విద్యుత్ పనులు, బిల్డింగ్ మరమ్మత్తుల కోసం కేటాయించిన నిధుల పనులు ఏ మేరకు జరిగాయని ఆయన పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపిడిఓ మహమ్మద్ హుస్సేన్, తహసిల్దార్ సునీత, ఎంపీఓ వీరస్వామి, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఏపిఎం రవివర్మ, టెక్నికల్ అసిస్టెంట్ రాము, ఆరేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి విజేందర్, సీఏ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆచార్య కిషోర్ బాబు



అక్షర విజేత  విశాఖ బ్యూరో: ఆచార్య కిషోర్ బాబు ఏయు రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు చేపట్టారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ అయినటువంటి ఆచార్య కిషోర్ బాబు శుక్రవారం రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా విద్యాలయ అధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు, మరియు విద్యార్థులు ఆచార్య కిషోర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

## రవాణా అధికారులపై దాడులకు పాల్పడటం హేయమైన చర్య.. వైరా అధికారులు పెన్ డౌన్

### వైరా ఎంవీఐ వరప్రసాద్..



అక్షరవిజేత,ఖమ్మం :
హైదరాబాదులోని రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ కార్యాలయంలో జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కుమార్ పై  ఆటో యూనియన్ నాయకుడు అమానుల్లా ఖాన్ చేసిన దాడికి నిరసనగా శుక్రవారం ఖమ్మంజిల్లా వైరాలో అధికారులు పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఎంవీఐ వి. వరప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు పెన్ డౌన్  చేపట్టారు. అనంతరం ఎంవీఐ వరప్రసాద్ మాట్లాడుతూ విధుల్లో ఉన్న కమిషనర్ పై కొందరు దాడి చేయటం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలా దాడులకు పాల్పడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇటువంటి దాడులను  ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర యూనియన్ సంఘాల ఆదేశాల మేరకు ఈ దాడికి నిరసనగా వైరాలో పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది నిచ్చెల,రాజశేఖర్,సురేష్, బాబురావు,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. లి

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన కాలే యాదయ్య



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీకి మరోసారి షాక్ తగిలింది. శుక్రవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వాస్తవానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది. తెలంగాణ రాష్ట్రం వచ్చాక టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇదిలా ఉంటే నిన్న కాక మొన్న బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి తప్ప ఉమ్మడి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఎక్కడ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి లేదని కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తీరుపై ఫైర్ అయ్యాడు. అలాంటి ఆయన ఎవరు ఊహించని విధంగా సడన్ గా పార్టీ మారడం ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో చర్చనీయాంశం అయింది. కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి నవాబు పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కాలే యాదయ్యను కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని జీర్ణించుకోలేక నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆమరణ నిరాహారదీక్షకు కూర్చుంటున్నానని పేర్కొన్నారు.

## డాక్టర్ కొల్లా రామారావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, డాక్టర్ కొల్లా రామారావు మృతి చెందడం జరిగింది, వారి భౌతికకాయానికి నివాళులర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ డాక్టర్ కొల్లా రామారావు చిలకలూరిపేట పరిసర ప్రాంత ప్రజలకు అందించిన వైద్యసేవలను కొనియాడారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

విజేత
శనివారం జూన్ 29,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION


# ఏయూ రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఆచార్య కిషోర్ బాబు



అక్షర విజేత విశాఖ బ్యూరో: ఆచార్య కిషోర్ బాబు ఏయు రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు చేపట్టారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ అయినటువంటి ఆచార్య కిషోర్ బాబు శుక్రవారం రిజిస్ట్రార్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా విద్యాలయ అధికారులు, ఆచార్యులు, ఉద్యోగులు, పరిశోధకులు, మరియు విద్యార్థులు ఆచార్య కిషోర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇప్పటికైనా చేసిన తప్పులు తెలుసుకుంటే జగన్‌రెడ్డికే మేలు: ప్రత్తిపాటి

## శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట
మాజీముఖ్యమంత్రి జగన్‌రెడ్డి చేసిన తప్పులు తెలుసుకుంటే ఇప్పటికైనా అతడికే మేలని హితవు పలికారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. చేసిన పాపాలతో.. వై నాట్ 175 అని విర్రవీగి న పరిస్థితుల నుంచి ప్రతిపక్ష హోదాను ఇవ్వమని అడుక్కుని స్థాయికి పడిపోయిన అతడికి ఇంకా కనువిప్పు కలగకపోవడమే ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు ప్రత్తిపాటి. దేవతల రాజధాని అమరావతిలానే కలకాలం వర్థిల్లాలని అదే పేరుతో ప్రారంభించిన అమరావతి నగరం విధ్వంసం చేయాలన్న దుర్బుద్ధి పుట్టిన రోజే జగన్ నేటి దుస్థితికి నాంది పడిందన్నారు ఆయన. తర్వాత మూడు రాజధానుల పేరిట మొదలు పెట్టిన నాటకాలు, ఆడిన అబద్ధాలు, చేసిన మోసాలు ఇప్పటికైనా ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాలన్నారు. శుక్రవారం చిలకలూరిపేట పట్టణం పెదనందిపాడు రోడ్డులోని దాసరి కాలనీలో శ్రీ కనకదుర్గ అమ్మవారి 30వ తిరునాళ్లలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. స్వామిఅమ్మవార్లకు ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి తప్పు చేస్తే దేవుడు చూస్తాడు, శిక్షిస్తాడన్న కనీస పాపభీతి అనాదిగా సమాజాన్ని ఒక దారిలో నడిపిస్తోందని, దానికి అతీతంగా ప్రవర్తించేజగన్ లాంటివాళ్లు ఎప్పటికైనా చేసిన ఘోరా లకు శిక్షలు అనుభవించక తప్పదన్నారు. అధికారం కోల్పోవడం అందులో మొదటి దశ మాత్ర మేనని, జగన్ అనుభవించాల్సిన శిక్షలు, చెల్లించాల్సిన మూల్యాలు ముమ్ముందు చాలా ఉన్నా యన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

# శ్రీశైలంలో సాంస్కృతిక కార్యక్రమాలు




అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల దేవస్థానం నిర్వహించిన ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన వేదిక పై విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శివతాండవం, అయిగిరినందిని, జతిస్వరం, ఓం నమఃశ్శివాయ తదితర గీతాలకు, అష్టకాలకు యశస్విని, టి. మేఘన, తన్మయి, తనూజ, సాయిమేఘన, ప్రణవి, ప్రణిత తదితరులు పాల్గొన్నారు.

# పొలం తగాదాలకు.. రాజకీయం రంగు పూస్తున్నారు బారాస నేతల విమర్శ...



అక్షర విజేత నసురుల్లాబాద్
ఇటీవల నసుల్లాబాద్ లో పొలం తగాదాలు జరిగిన గొడవల్లో కొంతమందికి గాయాలు అయ్యాయి. కొన్ని ఏళ్లగా నెమలి గ్రామం చెందిన రెండు కుటుంబాల మధ్య పొలం తగదా గొడవలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో 10 రోజుల క్రితం ఇరు కుటుంబాల మధ్య పొలం విషయంలో తగాదా జరగడంతో దీనిని కొంతమంది రాజకీయ రంగు పూసి రాజకీయం చేస్తున్నారని, నర్సులాబాద్ బారాస నాయకులు ఆరోపించారు. ఇరుకుటుమల మధ్య భూమి కోసం జరిగిన ఘర్షణ లో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల, కార్యకర్తల ప్రమేయం లేకుండా, ఈ గొడవలకు రాజకీయ రంగు పులుసు కాంగ్రెస్ కార్యకర్తలపై, బారాస కార్యకర్తలు దాడులకు పాల్పడ్డారంటూ కొంతమంది ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అంటూ బారాస నాయకులు ప్రశ్నించారు. వారి వ్యక్తిగత ఘర్షణను రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. వ్యక్తిగత విషయంలో ఘర్షణ చోటుచేసుకుంది ఈ ఘర్షణలో కొంతమందికి గాయాల గురయ్యారు, ఈ ఘటనలో పాల్గొన్న వారిని స్థానిక పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపినప్పటికీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరగానే బాన్సువాడ నియోజకవర్గం లో రాజకీయ ఘర్షణలు మొదలవుతున్నాయని ఆరోపించడం సమంజసం కాదు అంటూ వారు హితవు పలికారు. 30 ఏళ్లుగా బాన్స్వాడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, సభాపతిగా పదవులు చేపట్టి బాన్సువాడ నియోజకవర్గం అన్ని రంగంలో రాణించి తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా పేరు తీసుకొచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డి సేవలను కాంగ్రెస్ పార్టీ అవసరమని భావించి, ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్లోని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి తనను పార్టీలోకి రావాలంటూ సీఎం ఆహ్వానించిన విషయాన్ని బారాస నాయకులు గుర్తు చేశారు. సీనియర్ నాయకుడు, ప్రతి శాఖలపై పూర్తిగా అవగాహన కలిగి ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి సేవలు కాంగ్రెస్కు అవసరం గా భావించి ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి తీసుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి పదవులు కొత్త కాదు, అధికారం కొత్తగా కాదు, కేవలం ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకే కాంగ్రెస్కు చేరారని ఇది జీర్ణించుకోలేని కొంతమంది కాంగ్రెస్ నాయకులు, మరి కొంతమంది బారాస నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని నర్సులాబాద్ మండల బారాస నాయకులు ఆరోపించారు. 30 ఏళ్లుగా బాన్స్వాడ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి పాలనలో ఎక్కడైనా రాజకీయ గొడవలు జరిగాయా? అంటూ వారు ప్రశ్నించారు. పోచారం శ్రీనివాసరెడ్డి రాకను వారు జీర్ణించుకోలేక లేనిపోని నిందలు మోపుతున్నారని భార సనాయకులు ఆరోపించారు. బాన్స్వాడ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి, వాటిని పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి ఉంటే నిధులు మంజూరు అవుతాయని ఆలోచనతో పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లో చేరినట్లు వారు గుర్తు చేశారు. కానీ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరిక సందర్భంగా రాజకీయ కక్షలు, రాజకీయ గొడవలు జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాసమని వారు ఖండించారు. పత్రిక విలేకరుల సమావేశంలో నర్సిల్లాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, ఎంపీపీ విట్టల్, జిల్లా కోప్చర్ సభ్యులు మజీద్, మాజీ ఎంపిటిసి కంది మల్లేష్, మాజీ సర్పంచ్ సాయిలు యాదవ్ పాల్గొన్నారు.

# శతాధిక కవి సమ్మేళన ఆవిష్కరణ చేస్తున్న డాక్టర్ వేమూరి



అక్షర విజేత మునగాల ఈనెల 30 న జరగనున్న శతాధిక కవి సమ్మేళన గోడపత్రిక ఆవిష్కరణ. చేస్తున్న సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. .....నెల 30న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి సారథ్యంలో, జాతీయ కన్వీనర్ శ్రీమతి కొల్లి రమావతి మరియు జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం పర్యవేక్షణలో శ్రీ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సూర్యాపేటలో మన శ్రీ శ్రీ కళా వేదిక సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరగనున్న 136వ శతాధిక కవి సమ్మేళన కార్యక్రమానికి రావలసిందిగా మునగాల మండల నర్సింహాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కవి ,స్వచ్ఛంద సేవకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ గారిని కలిసి ఆహ్వాన పత్రాన్ని ఆ గ్రామ కళ్యాణ మండపం దగ్గర గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద అందజేయడంతో పాటు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా చిన్న చూపుచూడబడుతున్న తెలుగును వెలుగులోకి తీసుకురావడమే గాక, మరుగున పడుతున్న గ్రామీణ కవులను, సాహిత్యాన్ని ప్రపంచానికి తిరిగి పరిచయం చేయడమే ప్రధాన ఉద్దేశ్యంగా పనిచేస్తుందని శ్రీ శ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారి తెలియజేశారు. %×ూా% గుర్తింపు పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థగా 28 ప్రపంచ రికార్డులను సాధించడమే గాక, ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా ప్రతినెలా సాహిత్య క్రతువు, నిరంతర సాహితీ యజ్ఞం చేస్తూ ప్రతిభ మీది పట్టాభిషేకం మాది అనే నినాదంతో పనిచేస్తున్న ఏకైక అంతర్జాతీయ సంస్థ మన శ్రీ శ్రీ కళావేదికయని జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల కవితా శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ... సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ బారి లక్ష్మయ్య బొమ్మ శీను అల్లి కనకారావు అయినాల వాసు బాలిన నాగేశ్వరరావు చెరువుపల్లి గోపి. వీరబోయిన వినోద్ ఉమ్మి నాగరాజు తోకల నాగు. శ్రీను దాసోజు మణి బ్రహ్మ చారి బొమ్మ ఎలమంచయ్య మీసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రావద్దు రావద్దు కాంగ్రెస్ పార్టీలోకి సబిత ఇంద్ర రెడ్డి రావద్దు

### మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్

### మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల్లారా మేల్కొనండి



మన అందరి ప్రియతమ నాయకుడు మహేశ్వర నియోజకవర్గం ముద్దుబిడ్డ సేవకుడే నాయకుడే అనే వినాదంతో ముందుకొచ్చిన మన అందరి నాయకుడు కేఎల్ఆర్ సార్ కి మనమందరం సపోర్ట్ గా ఉందాం మన అందరి పంతం సారు పంతం ఒకటే సబితా ఇంద్రారెడ్డినీ మన పార్టీలోకి రావద్దు రావద్దు రావద్దు మనం పిలిచే నాయకుడు కేఎల్ఆర్ సార్ ని ఇన్చార్జిగా కొనసాగించుకుందాం
ఇప్పుడు రాష్ట్రంలో చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రావడం జరిగింది
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, రావడం జరిగింది
అందుకే మన మహేశ్వరం నియోజకవర్గంలో మన కాంగ్రెస్ పార్టీ సైనికులం మేలుకుందాం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేద్దాం కేఎల్ఆర్ గారిని కొనసాగించుకుందాం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలి జై క్రిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలికాకి ఈశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన మంత్రి జూపల్లి



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు తాసిల్దార్ కార్యాలయలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. అర్హులైనటువంటి వారికి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత 30 సంవత్సరాల క్రితం పెళ్లి అయిన వారికి కూడా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.అలాంటి కల్యాణ లక్ష్మి చెక్కులను పూర్తిస్థాయిలో తనిఖీ చేయించి చెక్కులు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రికవరీ చేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐ కురుమూర్తి,తాసిల్దార్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణు, బాల్ రెడ్డి,నారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి,ఎత్తం కృష్ణయ్య,ఎస్ రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, చక్రం వెంకటేష్, మీసాల మోహన్, మునిగొండ గోపి, కావలి మహేష్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును 24 గంటల్లో ఛేదించాం



అక్షర విజేత నర్సరావుపేట
నరసరావుపేటలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మలికా గర్గ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం కారంపూడి మండలం ఒప్పిచర్లలో 53 ఏళ్ల మహిళ దారుణ హత్యకు గురైందని చెప్పారు. కర్రతో కొట్టి అత్యాచారం చేసి హత్య చేశారని అన్నారు. నిందితులు రామావత్ బాబు నాయక్, బాణావత్ బాలూ నాయక్గా గుర్తించి 24 గంటల్లో అరెస్ట్ చేశామన్నారు.